1St Year Happy Work Anniversary.

షణ్ముఖ SHANMUKHAVELUGU
RNI : APTEL / 2023 / 89152

# వెలుగు

ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక

Good for Health
Best for Readers

సంపుటి : 2 సంచిక : 345 ఎడిటర్ & పబ్లిషర్ : ఓబులశెట్టి రాధాకృష్ణ దాస్ ఆదివారం 14 డిసెంబర్ 2025 పేజీలు 8 : వెల 3/-ఒంగోలు

VOLUME : 02 ISSUE : 345 EDITOR & PUBLISHER : OBULASETTY RADHAKRISHNA DASS PUBLISHED : ONGOLE Sunday 14 December 2025 PAGES : 8 PRICE : 3/-

## మాటలతో యుద్ధాలు గెలవలేం




## పాక్‌కు సీడీఎస్ చురక

**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 13)**

మాటలతో యుద్ధాలు గెలవలేమని సీడీఎస్ జనరల్ అనిల్ చౌహాన్ పాకిస్థాన్‌కు చురకలు అంటించారు. స్పష్టమైన చర్యలతో మాత్రమే విజయం సాధ్యమని యువ అధికారులను ఉద్దేశించి మాట్లాడారు. శనివారం హైదరాబాద్‌లో దుండిగల్‌లోని ఎయిర్‌ఫోర్స్ అకాడమీలో జరిగిన కంబైన్డ్ గ్రాడ్యుయేషన్ పరేడ్‌లో ఆయన మాట్లాడారు.

క్రమశిక్షణ, ప్రణాళిక, వేగంగా కచ్చితమైన నిర్ణయాలను అమలుచేయడం ద్వారా అసలైన దృఢత్వం లభిస్తుందన్నారు. ఆపరేషన్ సిందూర్ సమయంలో పాకిస్థాన్‌కు తీవ్ర నష్టం వాటిల్లినప్పటికీ.. తామే విజయం సాధించామంటూ ఆ దేశం ప్రకటనలు చేసుకుంటోంది. ఈ నేపథ్యంలోనే సీడీఎస్ నుంచి స్పందన వచ్చింది. బలహీన వ్యవస్థల కారణంగా ప్రపంచంలోని పలు ప్రాంతాలు అస్థిరత్వంతో కొట్టుమిట్టాడుతున్నాయని, -మిగతా 2లో

## కేరళలో భాజపా సరికొత్త చరిత్ర.. మోదీ హర్షం



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 13)**

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం సాధించడం పై ప్రధాని నరేంద్ర మోదీ హర్షం వ్యక్తం చేశారు. కేరళ రాజకీయాల్లో ఇదో కీలక మలుపుగా అభివర్ణించారు. క్షేత్రస్థాయిలో తమ కార్యకర్తలు చేసిన కృషి వల్లే దాదాపు 45 ఏళ్లుగా ఈ స్థానంలో అధికారంలో ఉన్న ఎల్‌డీఎఫ్‌ను ఓడించగలిగినట్లు పేర్కొన్నారు. ఈ విజయం కోసం శ్రమించిన భాజపా కార్యకర్తలను అభినందించారు. కేరళ అభివృద్ధి భాజపాతో మాత్రమే సాధ్యమని ప్రజలు నమ్మడం వల్లే తమ పార్టీ విజయం సాధించిందన్నారు. తిరువనంతపురం అభివృద్ధికి, ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి భాజపా కృషి చేస్తుందని హామీ ఇచ్చారు.

### ఎన్నికల ఫలితాల్లో ప్రజాస్వామ్య స్ఫూర్తి: శశిథరూర్

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో విజయం సాధించిన భాజపా నేతలకు కాంగ్రెస్ సీనియర్ నేత శశిథరూర్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఫలితాలు నిజమైన ప్రజాస్వామ్య స్ఫూర్తికి నిదర్శనమన్నారు. 45 ఏళ్లుగా అధికారంలో -మిగతా 2లో

# గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా విభాగాల్లోనూ సంస్కరణలు

**సమీక్షలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్**

**గ్రామీణాభివృద్ధి, ఆర్‌డబ్ల్యూఎస్ శాఖల అధికారులతో చర్చిస్తున్న పవన్ కల్యాణ్**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 13)**

పంచాయతీరాజ్‌శాఖ తరహాలో గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగాల్లోనూ సంస్కరణలు చేపట్టాలని ఉప ముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నిర్ణయించారు. క్షేత్రస్థాయి నుంచి రాష్ట్ర స్థాయి వరకు పరిపాలన ప్రక్రియలో సంస్కరణలు అవసరమని ఆయన అన్నారు. మంగళగిరిలోని క్యాంపు కార్యాలయంలో పంచాయతీరాజ్‌శాఖ, గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగాల అధికారులు, ఇంజినీర్లతో ఉప ముఖ్యమంత్రి శుక్రవారం సమావేశమయ్యారు. రెండు విభాగాల్లో ఉద్యోగుల ప్యాట్రన్, క్షేత్ర స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు ఉన్న హోదాలు తదితర అంశాలపై ఆయన చర్చించారు.'గ్రామీణాభివృద్ధి విభాగం ద్వారా అభివృద్ధి, మౌలిక సదుపాయాల కల్పన పనులు వేగవంతం కావాలి.

అభివృద్ధిపై ప్రజల్లో సంతృప్తి స్థాయి పెంచే విధంగా మార్పులు, చేర్పులు చేయాలి. స్వచ్ఛ రథం, మ్యాజిక్ డ్రైన్ వంటి కొత్త ఆలోచనలతో ప్రజలకు మెరుగైన సేవలు అందించాలి. ఉద్యోగులకు ప్రోత్సాహకరమైన భరోసా కల్పించే పరిస్థితి తీసుకురావాలి. ప్రజలకు మెరుగైన రోడ్లు, స్వచ్ఛమైన నీరు అందించాలి. జలజీవన్ మిషన్ పనులపై నిరంతర పర్యవేక్షణ ఉండేలా సాంకేతిక పరంగా శాఖలో మార్పులు అవసరం. ఇప్పటికే ఉన్న నీటి సరఫరా పథకాల అమలు సమర్థంగా సాగాలి. నీటి నాణ్యత ప్రమాణాల పరీక్షలు సక్రమంగా చేపట్టాలి' అని పవన్‌కల్యాణ్ ఆదేశించారు. -మిగతా 2లో

## నేను ఈ స్థాయిలో ఉండటానికి వాళ్లే కారణం: మంత్రి లోకేశ్



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 13)**

జీవితంలో విలువలు ఎంతో ముఖ్యమని.. వాటిని విద్యార్థులు ఆచరించాలని మంత్రి నారా లోకేశ్ అన్నారు. గుంటూరు జిల్లా మంగళగిరి మండలం ఎర్రపాలెం గ్రామంలో ఉన్న డాన్ బాస్కో పాఠశాల స్వర్ణోత్సవాలకు ఆయన హాజరయ్యారు. పాఠశాలను స్థాపించి 50 ఏళ్లు పూర్తయిన సందర్భంగా శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. నూతనంగా ఏర్పాటు చేసిన సైన్స్ ప్రయోగశాలను ప్రారంభించారు. డాన్ బాస్కో పాఠశాల వ్యవస్థాపక ఛైర్మన్ చిన్నప్ప విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు.

అనంతరం లోకేశ్ మాట్లాడుతూ.. పాఠశాల అభివృద్ధికి సహకరిస్తామని హామీ ఇచ్చారు. తాను ఈ స్థాయిలో ఉండటానికి ఉపాధ్యాయురాలు మంజుల, అధ్యాపకులు, మంత్రి నారాయణ, రాజిరెడ్డి కారణమన్నారు. విద్యార్థులు ఏ స్థాయిలో ఉన్నా తమకు పాఠాలు చెప్పిన ఉపాధ్యాయులను ఎప్పటికీ మరువకూడదని సూచించారు. అనంతరం పాఠశాల అభివృద్ధికి కృషి చేసిన ఫాదర్లను సత్కరించారు.

## కాంగ్రెస్ పునరుజ్జీవం ఒక జాతీయ బాధ్యత: అశ్వనీ కుమార్ కీలక వ్యాఖ్యలు



**(షణ్ముఖ వెలుగు,ఢిల్లీ,డిసెంబర్ 13)**

దేశంలో కాంగ్రెస్ పార్టీ లేకుండా సమర్థవంతమైన ప్రతిపక్షాన్ని ఊహించలేమని, అయితే ఆ పార్టీ తన ప్రాభవాన్ని ఎక్కడో కోల్పోయిందని మాజీ కేంద్ర మంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత అశ్వనీ కుమార్ అభిప్రాయపడ్డారు. పార్టీ పునరుజ్జీవం పొందడం ఒక జాతీయ బాధ్యత అని ఆయన వ్యాఖ్యానించారు. తన కొత్త పుస్తకం 'గార్డియన్స్ ఆఫ్ ది రిపబ్లిక్' ఆవిష్కరణ కార్యక్రమంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.

ప్రతిపక్ష పార్టీలలో తప్పులు -మిగతా 2లో

## విశాఖను నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దుతాం



**కాగ్నిజెంట్ రాకతో వేలాదిగా ఉద్యోగావకాశాలన్న మంత్రి**

**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 13)**

సీఎం చంద్రబాబు నేతృత్వంలో విశాఖపట్నం నగరాన్ని నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా, ఐటీ-పారిశ్రామిక కేంద్రంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి వాసంశెట్టి సుభాశ్ స్పష్టం చేశారు. మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో శనివారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులే ప్రభుత్వ చిత్తశుద్ధికి నిదర్శనమని, ఇటీవల విశాఖలో ప్రారంభమైన కాగ్నిజెంట్ సంస్థ ద్వారా వేలాది ఉద్యోగాలు రానున్నాయని తెలిపారు.

ఈ అభివృద్ధిని చూసి ఓర్వలేక వైసీపీ నేతలు హాస్యాస్పద వ్యాఖ్యలు చేస్తున్నారని -మిగతా 2లో

## రెడ్ బుక్ పేరు వింటేనే కొడాలి నానికి వణుకు మంత్రి వాసంశెట్టి

**కొడాలి నానిపై మంత్రి వాసంశెట్టి సుభాష్ ఘాటు విమర్శలు**

**జగన్‌ను మెప్పించేందుకే గతంలో తమ నేతలపై అనుచిత వ్యాఖ్యలు చేశారని మండిపాటు**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 13)**

విశాఖను గత ప్రభుత్వం గంజాయి హబ్‌గా మార్చిందని ఆరోపణ వైసీపీ నేత, మాజీ మంత్రి కొడాలి నానిపై రాష్ట్ర మంత్రి వాసంశెట్టి సుభాష్ తీవ్రస్థాయిలో విమర్శలు గుప్పించారు. 'రెడ్ బుక్' పేరు వింటేనే కొడాలి నాని గజగజ వణికిపోతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. శనివారం అమరావతిలో మీడియాతో మాట్లాడిన మంత్రి.. గతంలో జగన్‌ను సంతోషపెట్టేందుకు తమ పార్టీ నేతలను కొడాలి నాని నోటికి వచ్చినట్లు దూషించారని గుర్తుచేశారు. ఇప్పుడు మాత్రం రెడ్ బుక్ పేరు చెప్పగానే భయపడుతున్నారని వ్యాఖ్యానించారు.మెడికల్ కాలేజీల విషయంలో ప్రభుత్వం ఇప్పటికే స్పష్టమైన నిర్ణయం తీసుకుందని, దీనిపై వైసీపీ నేతలు చేస్తున్న సంతకాల సేకరణ ఒక నాటకమని మంత్రి విమర్శించారు. 2024 ఎన్నికల్లో పార్టీ కేవలం 11 సీట్లకే ఎందుకు పరిమితమైందో తెలుసుకునేందుకు సంతకాల సేకరణ చేస్తే బాగుంటుందని హితవు పలికారు.గత ఐదేళ్ల పాలనలో వైసీపీ ప్రభుత్వం విశాఖపట్నాన్ని గంజాయికి హబ్‌గా మార్చేసిందని వాసంశెట్టి ఆరోపించారు.

## షర్మిల చర్యలతో ఒప్పందాల అమలు వద్దనుకున్నా ఆమెకు చట్టబద్ధ హక్కులు లేవు



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 13)**

సరస్వతి పవర్ లిమిటెడ్‌తోపాటు కొన్ని ఆస్తులను ప్రేమతో చెల్లి షర్మిలకు ఇవ్వాలని నిర్ణయించి 2019 ఆగస్టు 31న అవగాహన ఒప్పందం, వాటాల బదిలీల ఒప్పందం కుదుర్చుకున్నామని, అయితే షర్మిల రాజకీయంగా, వ్యక్తిగతంగానూ తన ప్రతిష్ఠను దెబ్బతీయడంతో ఈ ఒప్పందాలను -మిగతా 2లో

## అమరావతి రైతులకు కేంద్ర మంత్రి పెమ్మసాని స్పష్టత.. భూములివ్వకుంటే సేకరణే!

**అమరావతి రైతుల సమస్యలపై త్రిసభ్య కమిటీ కీలక సమావేశం**



**(షణ్ముఖ వెలుగు, అమరావతి,డిసెంబర్ 13)**

రాజధాని అమరావతి రైతులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారంపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దృష్టి సారించాయి. ఈ అంశంపై ఏర్పాటు చేసిన త్రిసభ్య కమిటీ సమావేశం అనంతరం కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖ సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ కీలక విషయాలు వెల్లడించారు. ల్యాండ్ పూలింగ్‌కు ఇప్పటికీ భూములు ఇవ్వని రైతులతో మరోసారి చర్చలు జరుపుతామని, ఒకవేళ వారు అంగీకరించకపోతే వచ్చే నెల మొదటి వారంలో భూసేకరణ నోటిఫికేషన్ జారీ చేయాల్సి వస్తుందని ఆయన స్పష్టం చేశారు.

సమావేశం అనంతరం మీడియాతో మాట్లాడిన పెమ్మసాని, సుమారు 2,400 ఎకరాల భూమి ఇంకా ల్యాండ్ పూలింగ్ పరిధిలోకి రాలేదని తెలిపారు. వీధిపోటు వంటి సమస్యలున్న ప్లాట్లకు ఒకసారి మార్పులు చేసే అవకాశం కల్పిస్తామని రైతులకు సూచించారు. అయితే, "ప్రతి నెలా వాస్తు మార్పులు చేయడం సాధ్యం కాదు. సమస్యలు ఉన్నవారు ఒకేసారి వచ్చి పరిష్కరించుకోవాలి" అని ఆయన తేల్చి చెప్పారు. జరీబు భూముల సమస్య పరిష్కారానికి నెల రోజుల సమయం పడుతుందని, సాయిల్ టెస్ట్ తర్వాత తుది నిర్ణయం తీసుకుంటామని తెలిపారు.తాడికొండ బైపాస్ నిర్మాణం వల్ల నష్టపోయిన రైతులకు టీడీఆర్ బాండ్లు అందజేస్తామని పెమ్మసాని భరోసా ఇచ్చారు. హెల్త్ కార్డుల అంశంపై గ్రామసభలు నిర్వహించి నిర్ణయిస్తామని చెప్పారు. గ్రామాల్లో డీపీఆర్ ప్రకారం మౌలిక సదుపాయాల కల్పన, ఎల్‌పీఎస్ ప్రాంతాల్లో సరిహద్దు రాళ్ల ఏర్పాటు త్వరలోనే ప్రారంభిస్తామన్నారు. పెండింగ్‌లో ఉన్న 18 కమ్యూనిటీ హాళ్లు, శ్మశానాల పనులను కూడా త్వరితగతిన పూర్తి చేస్తామని మంత్రి వివరించారు.

# అటల్–మోదీ యాత్రను విజయవంతం చేయండి

బీజేపీ నేత డాక్టర్ ఏలూరి పిలుపు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 13)**

భారతీయ జనతా పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా దిగ్విజయంగా కొనసాగుతున్న "అటల్–మోదీ సుపరిపాలన యాత్ర" ఈ నెల 15వ తేదీన ప్రకాశం జిల్లా ఒంగోలు పట్టణంలోకి ప్రవేశించనుంది. ఈ సందర్భంగా నిర్వహించనున్న బస్సు యాత్ర కార్యక్రమానికి ప్రజలు, ఎన్డీఏ కూటమి(బీజేపీ, టీడీపీ, జనసేన) నేతలు, కార్యకర్తలు, హింధూ బంధువులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పిలుపునిచ్చారు. ఇప్పటికే పలు జిల్లాల్లో పూర్తి చేసుకున్న బస్సు యాత్ర ద్వారా పీవీఎన్ మాధవ్ గారు.. అటల్ మోదీ సుపరి పాలనను విస్త ృతంగా ప్రజల్లోకి తీసుకెళుతున్నారని తెలిపారు. ఒంగోలులో జరుగనున్న ఈ కార్యక్రమాన్ని పెద్ద ఎత్తున విజయవంతం చేయాలన్నారు. మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారి వాజపేయి సుపరిపాలన ద ృక్పథాన్ని మరింత విస్తృతంగా కొనసాగిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశం అభివ ృద్ధి పథంలో వేగంగా ముందుకు సాగుతోందన్నారు. అటల్ – మోదీ ప్రభుత్వాల సంకల్పాలు, ప్రజలకు అందించిన విజయాలను నేరుగా ప్రజల వద్దకు తీసుకెళ్లడమే ఈ యాత్ర ప్రధాన లక్ష్యమని తెలిపారు. అటల్ –మోదీ పాలనలో దేశవ్యాప్తంగా జాతీయ రహదారులు, ఎక్స్‌ప్రెస్‌వేలు, గ్రామీణ రోడ్ల నిర్మాణంతో మౌలిక సదుపాయాలు గణనీయంగా మెరుగయ్యాయని చెప్పారు. ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన, భారత్‌మాల, సాగర్‌మాల వంటి పథకాల ద్వారా రవాణా వ్యవస్థ బలోపేతం అయ్యిందన్నారు. అలాగే డిజిటల్ ఇండియా, మేక్ ఇన్ ఇండియా, స్టార్టప్ ఇండియా వంటి కార్యక్రమాల ద్వారా పరిశ్రమ లకు ఊతమిచ్చి, పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు యువతకు ఉపాధి అవకాశాలు పెరిగాయని వివరించారు. వ్యవసాయ రంగం లో ప్రధాన మంత్రి కిసాన్ సమ్మాన్ నిధి, పంటల బీమా పథకం ద్వారా రైతులకు భరోసా కల్పించామని, సామాజిక రంగం లో ఆయుష్మాన్ భారత్, ఉజ్వల, జల జీవన్ మిషన్ వంటి పథకాలతో కోట్లాది మంది పేదల జీవితాల్లో మార్పు తీసుకువచ్చారని తెలిపారు. దేశ రక్షణ రంగంలో స్వదేశీ ఉత్పత్తులకు ప్రాధాన్యం ఇచ్చి, ఆత్మనిర్భర్ భారత్ లక్ష్యంతో పరిశ్రమలు, ఉపాధి అవకాశాలు మరింత విస్తరించాయని తెలిపారు. అభివ ృద్ధి ప్రతీకగా నిలిచే ఈ అటల్ – మోదీ సుపరిపాలన యాత్రలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని, ప్రజల మద్దతుతో దేశాన్ని మరింత శక్తివంతంగా ముందుకు తీసుకెళ్లాలనే సంకల్పంతో ఈ యాత్ర కొనసాగుతోందని ఏపి బీజేపీ రాష్ట్ర మీడియా ప్రతినిధి డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి పేర్కొన్నారు.

మొదటి పేజీ తరువాయి

## గ్రామీణాభివృద్ధి, తాగునీటి సరఫరా విభాగాల్లోనూ సంస్కరణలు

సంస్కరణలపై నివేదికలివ్వండి

'ఉపాధి హామీ పథకంతో శ్రామికులతోపాటు ప్రజల్లో సానుకూలత పెంచే బాధ్యత ప్రతి ఉద్యోగిపై ఉంది. గ్రామ సభల్లో తీర్మానాల మేరకు చేస్తున్న పనులపై ఎప్పటికప్పుడు సమీక్షలు చేపట్టాలి. చేపట్టే సంస్కరణలు అంతిమంగా ప్రజలకు మేలు కలిగేలా ఉండాలి. గ్రామీణాభివృద్ధి, గ్రామీణ తాగునీటి సరఫరా విభాగాల్లో చేపట్టాల్సిన సంస్కరణలు, ఉత్తమ విధానాలపై నివేదిక ఇవ్వాలి' అని ఉప ముఖ్యమంత్రి ఆదేశించారు. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధిశాఖ కమిషనర్ కృష్ణ తేజ, మంత్రి ఓఎస్డీ వెంకటకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాటలతో యుద్ధాలు గెలవలేం పాక్‌కు సీడీఎస్ చురక

దానివల్ల తరచూ అభద్రత, ఘర్షణాత్మక పరిస్థితులు కనిపిస్తుంటాయని దాయాదికి కౌంటర్ ఇచ్చారు. "అదే సమయంలో మనకు స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థ ఉంది. సాయుధ దళాల నైపుణ్యం, దృఢమైన వ్యవస్థలు భారత్ బలం. ప్రపంచవ్యాప్తంగా వస్తోన్న మార్పులను భారత బలగాలు అందిపుచ్చుకుంటున్నాయి" అని చౌహాన్ అన్నారు. ఈ సందర్భంగా కొత్తగా విధుల్లోకి చేరనున్న యువ అధికారులకు పలు సూచనలు చేశారు. అలాగే దేశ సేవకు తమ పిల్లల్ని అందించిన తల్లిదండ్రులకు ధన్యవాదాలు తెలియజేశారు. "ఈ అకాడమీలో క్యాడెట్లకు అత్యుత్తమ శిక్షణ అందింది. విధిలో నిర్లక్ష్యం పనికిరాదు. ఎవరు చేసే తప్పులకు వారే బాధ్యులు అవుతారు. ఒకప్పుడు యుద్ధాలు క్షేత్రస్థాయిలో జరిగేవి. కానీ ఇప్పుడు సాంకేతికతదే కీలకపాత్ర. ఆపరేషన్ సిందూర్ కొనసాగుతూనే ఉంటుంది. ఎప్పుడూ అలర్ట్‌గా ఉండాలి" అని సూచనలు చేశారు. పహల్గాం ఉగ్రదాడికి ఆపరేషన్ సిందూర్ తో భారత బలగాలు గట్టిగా బదులిచ్చిన సంగతి తెలిసిందే. ఈ దాడుల్లో జైషే మహ్మద్ చీఫ్ మసూద్ అజార్ కుటుంబంలోని 10 మంది ప్రాణాలు కోల్పోయిన సంగతి తెలిసిందే.

## కేరళలో భాజపా సరికొత్త చరిత్ర.. మోదీ హర్షం

ఉన్న ఎల్‌డీఎఫ్ చేస్తున్న అక్రమాలను చాలా సార్లు ప్రశ్నించానని..వారి పాలన నుంచి బయటపడాలని ప్రజలు కూడా కోరుకుంటున్నట్లు ఈ ఫలితాలతో తేలిందన్నారు.

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా విజయం

తిరువనంతపురం కార్పొరేషన్ ఎన్నికల్లో భాజపా నేతృత్వంలోని ఎన్డీఏ విజయం సాధించింది. ఈ గెలుపుతో 45 ఏళ్లుగా ఆ స్థానంలో అధికారంలో ఉన్న వామపక్ష పాలనకు ముగింపు పలికింది. తిరువనంతపురం కార్పొరేషన్‌లోని 101 వార్డుల్లో భాజపా 50, ఎల్డీఎఫ్ 29, యూడీఎఫ్ 19, స్వతంత్ర అభ్యర్థులు రెండు స్థానాలు గెలుచుకున్నారు.

## షర్మిల చర్యలతో ఒప్పందాల అమలు వద్దనుకున్నా ఆమెకు చట్టబద్ధ హక్కులు లేవు

అమలు చేయకూడదని నిర్ణయించుకున్నట్లు ఏపీ మాజీ ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ చెన్నైలోని జాతీయ కంపెనీ అప్పీలెట్ ట్రైబ్యునల్ (ఎన్‌సీఎల్‌ఏటీ)కి నివేదించారు. సరస్వతి పవర్ లిమిటెడ్ ఆస్తుల జప్తునకు సంబంధించి ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ తెలంగాణ హైకోర్టులో అప్పీలు దాఖలు చేసిందని, ఈ కేసులన్నీ పూర్తయ్యాక ఆస్తులు, వాటాల బదలాయింపు అమలు చేయాలని గతంలో నిర్ణయించుకున్నట్లు తెలిపారు. చెల్లిపై ప్రేమతో భవిష్యత్తులో ఆస్తులను బదలాయించడానికే గతంలో ఒప్పందం కుదిరిందన్నారు. ఈ ఆస్తులన్నీ తన స్వార్జితమని, షర్మిలకు ఎలాంటి చట్టబద్ధమైన హక్కులూ లేవన్నారు. ఎలాంటి చట్టబద్ధమైన పత్రాలు లేకుండా విజయమ్మ, చాగరి జనార్దన్‌రెడ్డిల లేఖల ఆధారంగా తమ పేర్లతో ఉన్న వాటాలను బదలాయిస్తూ సరస్వతి కంపెనీ బోర్డు ఏకపక్షంగా తీర్మానం చేసిందని, ఈ తీర్మానాన్ని సవాలు చేస్తూ తాను హైదరాబాద్ జాతీయ కంపెనీ లా ట్రైబ్యునల్‌లో పిటిషన్ వేసినట్లు తెలిపారు.దీనిపై విచారించిన ఎన్‌సీఎల్‌టీ సరస్వతి కంపెనీ బోర్డు తీర్మానాన్ని రద్దు చేసి వాటాలను పునరుద్ధరించాలని ఆదేశించిందన్నారు. ఈ ఆదేశాల అనంతరం తన వాటా 29.88, భారతిరెడ్డి 16.30, క్లాసిక్ రియాలిటీ వాటా 4.83, విజయమ్మ వాటా 48.99 శాతం చొప్పున పునరుద్ధరించాల్సి ఉందన్నారు. దీనికి విరుద్ధంగా ఎన్‌సీఎల్‌టీ ఇచ్చిన తీర్పును సవాలు చేస్తూ సరస్వతి పవర్ లిమిటెడ్ ఇక్కడ అప్పీలు దాఖలు చేసిందన్నారు. ఇలా అప్పీలు దాఖలు చేసే అర్హత సరస్వతి పవర్ లిమిటెడ్‌కు లేదని తెలిపారు. ఎన్‌సీఎల్‌టీ ఉత్తర్వుల వల్ల కంపెనీకి ఎలాంటి నష్టం వాటిల్లలేదన్నారు. తటస్థంగా ఉండాల్సిన సరస్వతి పవర్ కంపెనీ వై.ఎస్.విజయమ్మ, చాగరి జనార్దన్‌రెడ్డిల తరఫున వకాల్తా పుచ్చుకునేందుకు వీల్లేదన్నారు. బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ చట్టవిరుద్ధంగా వ్యవహరించినప్పుడు వారిని సమర్థిస్తూ కంపెనీ అప్పీలు చేయడానికి వీల్లేదన్నారు.

తల్లి విజయమ్మ ట్రస్టీగా చెల్లికి వాటాలతో సహా కొన్ని ఆస్తులు ఇవ్వడానికి అవగాహన ఒప్పందం కుదిరిందన్నారు. కోర్టు కేసులు తేలిన తరవాత బదలాయింపు నిమిత్తం వాటాల సర్టిఫికెట్లు కూడా ఇవ్వలేదన్నారు. వాటాల బదలాయింపును సమర్థించుకునేందుకు సరస్వతి కంపెనీ ప్రయత్నిస్తోందన్నారు. తనతోపాటు భారతిరెడ్డి, క్లాసిక్ రియాలిటీలు విజయమ్మకు గిఫ్ట్‌డీడ్‌లు ఇచ్చామని, ఇందులో సరస్వతి కంపెనీ ప్రమేయం లేకపోయినా వారి తరఫున వాదనలు వినిపించిందన్నారు. వాటాల బదలాయింపు ఒప్పందం జరిగిన మూడేళ్లు మౌనంగా ఉండి తరవాత బదలాయించడాన్ని సమర్థించుకోవడానికి సరైన కారణం లేదన్నారు. ఎన్‌సీఎల్‌టీ తీర్పుపై ఇచ్చిన స్టే ఉత్తర్వులను తొలగించాలని అభ్యర్థించారు.

## కాంగ్రెస్ పునరుజ్జీవం ఒక జాతీయ బాధ్యత: అశ్వనీ కుమార్ కీలక వ్యాఖ్యలు

వెతకడం కంటే, కాంగ్రెస్ తనలోని బలహీనతలను గుర్తించేందుకు ఆత్మపరిశీలన చేసుకోవాలని ఆయన సూచించారు. "రాహుల్ గాంధీ హృదయం సరైనదే, ఆయన పేదల పక్షాన మాట్లాడతారు. కానీ ఎక్కడో పార్టీ సందేశం ప్రజల్లోకి బలంగా వెళ్లడం లేదు. ఈ విషయాన్ని వారే గుర్తించాలి" అని కుమార్ అన్నారు. ఈవీఎంల ద్వారా ఎన్నికల్లో మోసాలు జరుగుతున్నాయని ప్రతిపక్షాలు చేస్తున్న ఆరోపణలపైనా ఆయన స్పందించారు. "హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక వంటి రాష్ట్రాల్లో గెలిచినప్పుడు ప్రభుత్వాలను ఏర్పాటు చేసి, ఓడిపోయినప్పుడు మాత్రమే ఈవీఎంలను నిందించడం వల్ల నైతిక విశ్వసనీయతను కోల్పోతారు. ఈ ద్వంద్వ వైఖరి సరికాదు" అని ఆయన హితవు పలికారు.తాను పార్టీని వీడినప్పటికీ, సోనియా గాంధీ పట్ల తనకు అపారమైన గౌరవం ఉందని అశ్వనీ కుమార్ తెలిపారు. ప్రజా జీవితంలో ఆమె చూపిన హుందాతనాన్ని, ఎందరో ప్రధాని అభ్యర్థులు ఉన్నప్పటికీ తన నాగరికత, గౌరవం కారణంగా మన్మోహన్ సింగ్‌ను ఎంపిక చేయడాన్ని ఆయన ప్రత్యేకంగా ప్రశంసించారు. ప్రస్తుత ప్రభుత్వం, ప్రధాని ప్రతిదీ తప్పు చేస్తున్నారనే భావన కూడా సరైంది కాదని ఆయన పేర్కొన్నారు.

## విశాఖను నాలెడ్జ్ ఎకానమీ హబ్‌గా తీర్చిదిద్దుతాం

మంత్రి విమర్శించారు. గత ఐదేళ్ల పాలనలో విశాఖను గంజాయి, ఫ్యాక్షనిజం కేంద్రంగా మార్చారని ఆయన ఆరోపించారు. కాగితాలపై పెట్టుబడులు చూపించి, నకిలీ పెట్టుబడిదారుల పేరుతో భూములు కేటాయించే ప్రయత్నాలు చేశారని మండిపడ్డారు. ఈ విధానాల వల్లే ప్రజలు 151 సీట్ల నుంచి 11 సీట్లకు పరిమితం చేశారనే విషయాన్ని వైసీపీ నేతలు గుర్తుంచుకోవాలని సూచించారు.

మెడికల్ కాలేజీల విషయంలో పీపీపీ మోడల్‌పై అసత్య ప్రచారం చేస్తూ కోటి సంతకాలు సేకరించడం రాజకీయంగా హాస్యాస్పదంగా ఉందని సుభాశ్ అన్నారు. అసెంబ్లీకి రాకుండా బయట విమర్శలు చేయడం తగదని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవించి సభలో ప్రజా సమస్యలపై మాట్లాడాలని హితవు పలికారు.కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఒక్కసారి కూడా విద్యుత్ ఛార్జీలు పెంచలేదని, సంక్షేమ పథకాల అమలులో పారదర్శకత తీసుకొచ్చామని మంత్రి వివరించారు. భోగాపురం అంతర్జాతీయ విమానాశ్రయం త్వరలోనే అందుబాటులోకి వస్తుందని, సీఎం చంద్రబాబు ప్రతి పెట్టుబడిని వ్యక్తిగతంగా పర్యవేక్షిస్తూ పారిశ్రామికవేత్తల్లో నమ్మకం కల్పిస్తున్నారని తెలిపారు. రాష్ట్ర అభివృద్ధిని అడ్డుకోవాలని చూస్తే ప్రజలు సహించరని ఆయన స్పష్టం చేశారు.

# నవోదయ పరీక్షా కేంద్రాల వద్ద పటిష్ట బందోబస్తు





**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 13)**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, కంభం పట్టణంలోని జవహర్ నవోదయ ప్రవేశ పరీక్షా కేంద్రాల వద్ద ఎస్ఐ బి నరసింహారావు స్వయంగా పర్యవేక్షించి, పటిష్టమైన బందోబస్తును ఏర్పాటు చేశారు. పరీక్షలు ప్రశాంతంగా, ఎటువంటి ఆటంకం లేకుండా జరిగేలా చూడటం కోసం ఎస్ఐ నరసింహారావు కంభం ప్రభుత్వ జూనియర్ కళాశాల, బాలికల గురుకుల పాఠశాల పరీక్షా కేంద్రాల వద్ద ఉండి పర్యవేక్షించారు. విద్యార్థులకు, తల్లిదండ్రులకు అసౌకర్యం కలగకుండా, పరీక్షా కేంద్రాల వద్ద ట్రాఫిక్ నియంత్రణకు ప్రత్యేక చర్యలు తీసుకున్నారు. పరీక్షా కేంద్రాల సిబ్బందితో మాట్లాడి, ప్రభుత్వం నిర్దేశించిన నియమ నిబంధనలు ఖచ్చితంగా పాటించేలా తగిన సూచనలు అందించారు. ఎస్ఐ బి నరసింహారావు తీసుకున్న ఈ చర్యల పై విద్యార్థుల తల్లిదండ్రులు ప్రశంసలు వ్యక్తం చేశారు.

# కూటమి ప్రభుత్వంలో మాలలకు జరుగుతున్న అన్యాయాలు, అవమానాలపై చర్చిద్దాం రండి

నేడు గుంటూరులో

మాల విద్యావంతుల మేధావుల సదస్సు

మాల మహానాడు పిలుపు



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)**

కూటమి ప్రభుత్వ పాలనలో మాలలు ఎదుర్కొంటున్న కక్ష, వివక్ష, అవమానాలు, అన్యాయాలపై ఆదివారం గుంటూరులో జరిగే ఆత్మీయ సదస్సుకు మాలలందరూ హాజరుకావాలని మాల మహానాడు అధ్యక్ష కార్యదర్శులు దారా అంజయ్య, కాకుమాను రవి తెలిపారు. గుంటూరు రూరల్ మండలం గొర్లవారిపాలెం గ్రామంలో ఉదయం 10 గంటల నుండి సాయంత్రం నాలుగు గంటల వరకు మాలల ఆత్మీయ కలయిక ఉంటుందన్నారు. అగ్రకుల, మనువాద, సనాతన కూటమి ప్రభుత్వం మాల జాతిపై కక్ష కట్టిందని, మాల ఉద్యోగులకు, అధికారులకు ఉద్దేశపూర్వకంగా పోస్టులు నిరాకరించి వేధిస్తుందన్నారు. పక్కోడికి కష్టం వస్తే మాట్లాడే మొదటి గొంతు మాల గొంతు అని, ఆ గొంతు నొక్కేందుకు మాలల వలన సహాయం పొందిన వ్యక్తులు జాతులు కుట్రలు చేస్తున్నాయన్నారు. కూటమి ప్రభుత్వం తాను అధికారంలోకి వచ్చాక అగ్రకుల, భూస్వామ్య పెత్తందారి వ్యవస్థకు ప్రాణం పోసిందన్నారు. దళితులను చెట్లకు స్తంభాలకు కట్టేసి కొట్టడం మళ్లీ మొదలైందన్నారు. సామాజిక అసమానతులను, అగ్రకుల దోపిడీని, మనువాద దాష్టీకాన్ని ప్రశ్నించిన మాల జాతిపై కక్ష కట్టిన కూటమి ప్రభుత్వం, కక్ష సాధింపులో భాగంగా మాల మేధావి వర్గాన్ని జైళ్లకు పంపిందన్నారు. ఎస్సీ ఎస్టీ కేసులు కట్టడం లేదని, మాలలపైనే తప్పుడు కేసులు పెడుతున్నారని దారా అంజయ్య, కాకుమాను రవి అన్నారు. బాలల ఆత్మీయ కలయికలో మాలలకు జరుగుతున్న అన్యాయంపై దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షుడు నీలం నాగేంద్రరావు ఆత్మగౌరవ ప్రతిఘటనా పోరాట సూర్తి ఉపన్యాసం ఉంటుందన్నారు. మాల కులానికి చెందిన మాజీ మంత్రులు, మాజీ ఎమ్మెల్యేలు, మాజీ ఐఏఎస్ లు, విద్యావంతులు, మేధావులు, ఉద్యోగులు హాజరవుతున్న మాలల ఆత్మీయ కలయికకు మాలలు స్వఛ్ఛందంగా పెద్ద ఎత్తున తరలిరావాలని దారా అంజయ్య, కాకుమాను రవి పిలుపునిచ్చారు.

షణ్ముఖ వెలుగు
ePaper
www.shanmukhavelugu.com
3 | 14.12.25 ఆదివారం

షణ్ముఖ వెలుగు
ప్రతి వార్త వెలుగు వైపు
తెలుగు దినపత్రిక
ప్రకాశం

# జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాలు పరిశీలన జిల్లా కలెక్టర్ పి రాజా బాబు








(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)

జిల్లాలో త్వరలో జరగనున్న ప్రతిష్టాత్మకమైన జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాల్లో మార్గదర్శకాలను కచ్చితంగా పాటిస్తూ అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. శనివారం ఉదయం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజుతో కలసి జిల్లాలో జేఈఈ మెయిన్స్ పరీక్షకు సంబంధించి ఏర్పాటుచేయనున్న పరీక్షా కేంద్రాలు ఒంగోలు నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా కేంద్రాన్ని, క్విస్ ఇంజనీరింగ్ కళాశాల, రైజ్ కృష్ణసాయి ప్రకాశం గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్, రైజ్ క్రిష్ణ సాయి గాంధీ గ్రూప్ ఆఫ్ ఇన్స్టిట్యూషన్, పేస్ ఇంజనీరింగ్ కళాశాల, బ్రిలియంట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్‌లను సందర్శించి చేపట్టవలసిన ఏర్పాట్లను పరిశీలించారు. ఈ సందర్భంగా ఒంగోలు నేషనల్ కౌన్సిల్ ఫర్ చర్చ్ సోషల్ యాక్షన్ ఇండియా సెంటర్ నందు జరుగుచున్న ఏపీ ఉపాధ్యాయ అర్హత పరీక్షను, అలాగే డిఆర్ఆర్ ఎం స్కూల్ లో జరుగుచున్న నవోదయ ఎంట్రన్స్ టెస్ట్ కేంద్రాన్ని తనిఖీ చేసి ఏర్పాట్లను పరిశీలించి తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జేఈఈ మెయిన్స్ పరీక్షకు సంబంధించి జిల్లాలో 6 కేంద్రాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు ఈ 6 కేంద్రాలను జిల్లా ఎస్పీతో కలసి సందర్శించి జేఈఈ మెయిన్స్ పరీక్షల నిర్వహణకు సంబంధించి అవసరమైన మౌలిక సదుపాయాల ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు. పరీక్షల నిర్వహణకు సంబంధించి జారీ చేసిన మార్గదర్శకాల మేరకు పరిశీలించినట్లు కలెక్టర్ తెలిపారు. గతంలో కూడా జేఈఈ మెయిన్స్ పరీక్ష ఇవే కేంద్రాల్లో నిర్వహించడం జరిగిందన్నారు. అయినప్పటికి ఏర్పాట్లు ఎలా ఉన్నాయని పరిశీలన నిమిత్తం రావడం జరిగిందన్నారు. భద్రతా ఏర్పాట్లను జిల్లా ఎస్పి చూడటం జరుగుతుందన్నారు. బ్రిలియంట్ ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ పై గతంలో ఏసీ, తాగునీటి నిర్వహణ పై కొన్ని ఫిర్యాదులు రావడం జరిగిందని, వాటిని పునరావృతం కాకుండా చూడాలని సంబంధిత మేనేజ్మెంట్ వారిని ఆదేశించడం జరిగిందన్నారు. జేఈఈ మెయిన్స్ పరీక్ష ప్రతిష్టాత్మకమైన పరీక్ష కాబట్టి , దానికి పరీక్షకు సంబంధించి మార్గాదర్సకాలు పాటిస్తూ సంబంధింత అధికారులు జాగ్రతగా ఉంటూ అవసరమైన ఏర్పాట్లు పటిష్టంగా చేపట్టనున్నట్లు జిల్లా కలెక్టర్ పి రాజాబాబు పేర్కొన్నారు. జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్‌రాజు మాట్లాడుతూ జిల్లాలో జరగనున్న జేఈఈ మెయిన్స్ పరీక్షకు సంబంధించిన 6 పరీక్షా కేంద్రాలను జిల్లా కలెక్టర్‌తో కలసి సందర్శించి పరీక్షా నిర్వహణ ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు. పరీక్షా నిర్వహణకు సంబంధించి జారీ అయిన మార్గదర్శకాల మేర ఏర్పాట్లను (తరువాయి 4లో...)

# ప్రజాభీష్టం మేరకు ప్రభుత్వం పని చేయాలి

### వైద్య విద్యలో పిపిపి పద్ధతిని విరమించుకోవాలి
### జిల్లా వ్యాప్తంగా 5,26,148 సంతకాలు
### 15న తాడేపల్లికి సేకరించిన సంతకాల తరలింపు
### మీడియా సమావేశంలో వైసీపీ జిల్లా అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)

ప్రజాభిప్రాయం గౌరవిస్తూ కూటమి ప్రభుత్వం వైద్య విద్యలో పిపిపి పద్ధతిని ఉపసంహరించుకోవాలని, ప్రభుత్వం ఆధీనంలోనే మెడికల్ కళాశాలలను నిర్మించాలని వైసిపి జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఒంగోలులోని వైసిపి జిల్లా కార్యాలయంలో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బూచేపల్లి మాట్లాడుతూ ప్రజాభిప్రాయంతో పని లేకుండా కూటమి ప్రభుత్వం ఒంటెద్దు పోకడలతో పాలన సాగిస్తుందన్నారు. ప్రభుత్వ తీరుకు నిరసనగా వైసిపి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా కోటి సంతకాల సేకరణ జరిగిందన్నారు. ప్రకాశం జిల్లాలో 5 లక్షల 28 148 సంతకాల సేకరణ జరిగిందన్నారు. మెడికల్ కళాశాల నిర్మిస్తున్న మార్కాపురం (తరువాయి 4లో...)

# త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి

### ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరుస్తాం
### మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 13)



త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసి ఈ ప్రాంత రైతుల కష్టాలు తీరుస్తామని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణ రెడ్డి అన్నారు. రైతన్న మీకోసం కార్యక్రమం శనివారం మండలంలోని నాయుడుపల్లి గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ అప్పటి వైసిపి పాలకులు నూతన జిల్లాల పునర్విభజనలో ప్రకాశం పశ్చిమ ప్రాంతానికి తీవ్ర అన్యాయం చేశారన్నారు. అప్పట్లో 63 రోజుల పాటు రిలే నిరాహార దీక్షలు నిర్వహించామన్నారు. చివరకు పోలీసులను అడ్డుపెట్టి తమని అరెస్టు చేశారని గుర్తు చేశారు. అప్పుడు మా పెద్దాయన నారా చంద్రబాబు నాయుడు మార్కాపురంలో తన పుట్టినరోజు వేడుకలు జరుపుకున్న చోటే మార్కాపురం నూతన జిల్లాను ఇస్తామని హామీ ఇచ్చారన్నారు. ఆ హామీకి కట్టుబడి ఇప్పుడు మార్కాపురం జిల్లా ప్రకటించారని, ఈ ప్రాంత ప్రజలు ఎప్పటికీ వారికి రుణపడి ఉంటారన్నారు. గత వైసిపి పాలకులు వెలిగొండ ప్రాజెక్టును పూర్తి చేసామని కల్లబొల్లి కబుర్లు చెప్పి ప్రాజెక్టును ప్రారంభించారన్నారు. ఈ ప్రాంత ప్రజలను తీవ్రంగా మోసం చేశారని, వచ్చే ఏడాదిలోపు మార్కాపురం ప్రాంతానికి వెలిగొండ ప్రాజెక్టు పూర్తి చేసి నీరు అందిస్తామన్నారు. అదే విధంగా కొనకనమిట్ల మండలంలో సుమారు మూడు వేల కోట్ల రూపాయలతో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ నిర్మిస్తున్నామని, త్వరలో వందలాది మందికి ఉద్యోగ కల్పన జరుగుతుందన్నారు. మొన్నటికి మొన్న అన్నదాత సుఖీభవ పథకం ద్వారా (తరువాయి 4లో...)

# జాతీయ లోక్ అదాలత్‌లో 19,500 కేసులు పరిష్కారం

### ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్పర్సన్ రాజ్యలక్ష్మి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)

ప్రకాశం జిల్లావ్యాప్తంగా శనివారం నిర్వహించిన జాతీయ లోక్ అదాలత్ నందు దాదాపుగా 19,500 కేసులు పరిష్కారం జరిగినట్టు ఇన్చార్జి జిల్లా ప్రధాన న్యాయమూర్తి, జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ చైర్‌పర్సన్ రాజ్యలక్ష్మి అన్నారు. ఈ సందర్భంగా ప్రధాన న్యాయమూర్తి మాట్లాడుతూ జిల్లావ్యాప్తంగా ఏర్పాటు చేసిన 29 బెంచిల్లో న్యాయమూర్తులు, న్యాయవాదులు కలిసి 19,240 క్రిమినల్ కేసులు, 10 ఫ్రీ లిటిగేషన్ కేసులు, 240 సివిల్ కేసులు పరిష్కరించారన్నారు. వివిధ కేసులతో కక్షిదారులకు దాదాపుగా ఐదు కోట్ల రూపాయలు పరిష్కారం రూపంలో అందజేయబడిందని తెలిపారు. వివిధ బ్యాంకులైన యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, కెనరా బ్యాంకు, బ్యాంక్ ఆఫ్ బరోడా వర్గాలకు సంబంధించిన కేసులు (తరువాయి 4లో...)

# మాజీ మంత్రి బాలినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంఎన్‌రెడ్డి కుటుంబ సభ్యులు

### నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలి

(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 13)



మాజీ మంత్రి, జనసేన రాష్ట్ర నాయకులు బాలినేని శ్రీనివాసరెడ్డిని హైదరాబాదులోని ఆయన స్వగృహంలో శనివారం మాజీ డిఆర్‌యుసిసి మెంబర్, బాలినేని అభిమాని ఎమ్ ఎన్ రెడ్డి కుటుంబ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలు, పూలమాలలతో ఘనంగా సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. బాలినేని శ్రీనివాసరెడ్డి నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో విరజిల్లి, సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్ ఎన్ రెడ్డి కుటుంబ సభ్యులతో పాటు (తరువాయి 4లో...)

# చెస్ టోర్నమెంట్ విజేతను సత్కరించిన కలెక్టర్ రాజాబాబు

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)




ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం ఒంగోలు పట్టణానికి చెందిన పి.వీ.ఆర్ గర్ల్స్ గవర్నమెంట్ హై స్కూల్ 9వ తరగతి విద్యార్థిని గుంటక ఆముక్త జర్మనీలో నిర్వహించిన అంతర్జాతీయ చెస్ టోర్నమెంట్‌లో తన తొలి ఓపెన్ మహిళా ఇంటర్నేషనల్ మాస్టర్ నార్మ్ సాధించి విశేష ప్రదర్శన చూపింది. ఈ విజయాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా కలెక్టర్ పి రాజాబాబు, ఆముక్తను ప్రత్యేకంగా అభినందించి సత్కరించడం గర్వకారణం.

**ఆముక్త తాజా అంతర్జాతీయ విజయం**

కేవలం 13 ఏళ్ల వయసులోనే 2208 ఫైడే ఎలో రేటింగ్‌తో మహిళా ఫైడే మాస్టర్ టైటిల్ కలిగిన ఆముక్త, జర్మనీలో జరిగిన బలమైన అంతర్జాతీయ టోర్నమెంట్‌లో దేశ విదేశాల నుండి పాల్గొన్న శక్తివంతమైన క్రీడాకారిణుల మధ్య అత్యుత్తమ ప్రదర్శన చేసి తన మొదటి మహిళా ఇంటర్నేషనల్ మాస్టర్ నార్మ్‌ను సాధించింది. ఇది ఆమెను భవిష్యత్‌లో మహిళా ఇంటర్నేషనల్ మాస్టర్ మాత్రమే కాకుండా మహిళా గ్రాండ్‌మాస్టర్ దిశగా ధృడంగా ముందుకు నడిపించే మైలురాయిగా నిలిచింది.


**ప్రధాన అంతర్జాతీయ విజయాలు :** ఆముక్త 2025లో తజికిస్తాన్‌లో జరిగిన వెస్ట్రన్ ఆసియా యువ చెస్ చాంపియన్‌షిప్‌లో భారత జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తూ ర్యాపిడ్ విభాగంలో స్వర? పతకం, అలాగే ర్యాపిడ్, బ్లిట్జ్ మరియు స్టాండర్డ్ విభాగాల్లో పలు పతకాలు సాధించి దేశానికి గౌరవం తీసుకువచ్చింది. అంతర్జాతీయ స్థాయిలో వివిధ వర్గాలలో ఆముక్త స్థిరంగా పాయింట్లు సాధిస్తూ, కఠినమైన పోటీలోనూ తన ప్రతిభను నిరూపించుకుంటూ వచ్చింది.?

**జాతీయ స్థాయి ప్రతిభ :** జాతీయ స్థాయిలో అండర్-11, అండర్-13, అండర్-15 వయో విభాగాలలో, అలాగే జట్టు ఫార్మాట్‌లలో భారతస్థాయి ఛాంపియన్‌షిప్‌లలో ఆముక్త అనేక సార్లు (తరువాయి 4లో...)

# త్వరలోనే వెలిగొండ ప్రాజెక్టు పూర్తి

నియోజకవర్గంలో 32,965 మంది రైతులకు దాదాపు రూ.65 కోట్ల తొంబై ఐదు లక్షల రూపాయలు రైతులు ఖాతాలో నగదు జమ చేయడం జరిగిందన్నారు. మొన్నటికి మొన్న సంభవించిన మొంథా తుఫాన్ వచ్చినప్పుడు ఓ వైపు తెలుగుదేశం కార్యకర్తలు, మరో వైపు అధికారులు నియోజకవర్గంలో ఎక్కడ ప్రాణనష్టం, ఆస్తి నష్టం లేకుండా కాపాడగలిగామన్నారు. కానీ ఈ వైసీపీ నాయకులు మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణ అంటూ ఊర్లో బిర్యానీ పొట్లాలు పంచుతూ సంతకాల సేకరణ చేపట్టారన్నారు. ప్రజలు తుఫాన్‌తో ఇబ్బంది పడుతుంటే వీరికి సంతకాల సేకరణ అవసరమా అని అన్నారు. ఇక నిరుద్యోగ యువత కోసం 9 లక్షల డెబ్బై ఐదు వేల కోట్ల రూపాయల పెట్టుబడితో సుమారు నాలుగు లక్షల 70 వేల ఉద్యోగాలు ఇప్పటికే ఇచ్చామని గుర్తు చేశారు. ఇక రైతులు పంట మార్పిడి పద్ధతులు అనుసరించి వ్యవసాయం చేయాలని, తమ పంట ఉత్పత్తులు నేరుగా వినియోగదారులకు అమ్మాలని సూచించారు. అనంతరం మార్కాపురం జిల్లా ప్రకటించినందుకు కృతజ్ఞతగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి తెలుగుదేశం నాయకులు, రైతులు పాలాభిషేకం చేశారు.




## జాతీయ లోక్ అదాలత్‌లో 19,500 కేసులు పరిష్కారం



పరిష్కరింపబడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు జిల్లా న్యాయమూర్తులు రాజా వెంకటాద్రి, పూర్ణిమ, లలిత, సీనియర్ సివిల్ న్యాయమూర్తులు హేమలత, జిల్లా న్యాయశాఖ అధికారి సంస్థ కార్యదర్శి, జూనియర్ న్యాయమూర్తులు కేసులు పరిష్కారానికి కృషి చేశారని తెలిపారు.

## చెస్ టోర్నమెంట్ విజేతను సత్కరించిన కలెక్టర్ రాజాబాబు

అగ్రస్థానాల్లో నిలిచింది. 2025లో నేషనల్ అమేచ్యూర్ (బీ-2300 మహిళల విభాగం) బోధ్‌గయాలో నిర్వహించిన టోర్నమెంట్‌లో 9 రౌండ్లలో 6 పాయింట్లు సాధించి మొత్తం మూడో స్థానం దక్కించుకోవడం ఆమె స్థిరమైన ఫార్మ్‌కు నిదర్శనం?

**రాష్ట్ర స్థాయి విజయాలు**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర స్థాయి పోటీల్లో ఆముక్త ఇప్పటికే తనదైన ముద్ర వేసింది. 2024లో రాష్ట్ర అండర్-17 గాల్స్ చెస్ ఛాంపియన్‌షిప్‌లో విజేతగా నిలవడంతో పాటు, 2023లో అండర్-11 గాల్స్ రాష్ట్ర ఛాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచింది. ప్రకాశం జిల్లాలో అండర్-17 గాల్స్ సెలెక్షన్ టోర్నమెంట్ వంటి అనేక జిల్లా స్థాయి టోర్నమెంట్‌లలో అగ్ర స్థానాలు సాధిస్తూ రాష్ట్ర చెస్ రంగంలో తన స్థానాన్ని బలంగా స్థిరపర్చుకుంది.

**విద్యాభ్యాసం, కుటుంబ ప్రోత్సాహం**

ఒంగోలులోని పి.వీ.ఆర్ గర్ల్స్ గవర్నమెంట్ హై స్కూల్‌లో 9వ తరగతి చదువుతున్న ఆముక్త, పాఠశాల విద్యను, ప్రతిదినం 4-5 గంటల గట్టి చెస్ సాధనతో సమతుల్యంగా కొనసాగిస్తోంది.

## జేఈఈ మెయిన్స్ పరీక్షా కేంద్రాలు పరిశీలన జిల్లా కలెక్టర్ పి రాజా బాబు




పరిశీలించడం జరిగిందని, ముఖ్యంగా భద్రతా ఏర్పాట్లను పరిశీలించడం జరిగిందన్నారు. పరీక్ష జరుగు సమయంలో అవసరమైన బందోబస్తు ఏర్పాట్లుకు చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ తెలిపారు. జిల్లా కలెక్టర్ వెంట జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు, విద్యాశాఖ అధికారులు, పరీక్షల నిర్వహణకు సంబంధించిన అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజాభీష్టం మేరకు ప్రభుత్వం పని చేయాలి

నియోజకవర్గంలో వైద్య విద్యను ప్రైవేటీకరిస్తున్న ప్రభుత్వ తీరును నిరసిస్తూ అత్యధికంగా సంతకాల సేకరణ జరిగిందన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం తీరు మార్చుకోవాలని హితవు పలికారు. ఈ నెల 15 సోమవారం ఉదయం 10 గంటలకు ప్రభుత్వ మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు నిరసనగా సేకరించిన 5,26,148 పత్రాలను ప్రకాశం జిల్లా కేంద్రం ఒంగోలులో చర్చి సెంటర్ నందు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి నివాళులు అర్పించి, అనంతరం జెండా ఊపి వాహనాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. జిల్లాలోని అన్ని నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు మహిళలు, ప్రజాప్రతినిధులు, వివిధ హోదా పదవుల్లో ఉన్న వారు, పార్టీ శ్రేణులు విధిగా పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. మార్కాపురం జిల్లా అభివృద్ధికి ఎటువంటి పరిశ్రమలు గాని, నిధులు గాని కేటాయించకుండా ఏర్పాటు చేయటం దుర్మార్గమన్నారు. దర్శి నియోజకవర్గాన్ని ఏ జిల్లాలో ఉంచాలో అనే విషయం పై ప్రజాభిప్రాయ సేకరణ చేసి, ప్రజల అభీష్టం మేరకు నడుచుకుంటామని హామీ ఇచ్చారు. ఈ మీడియా సమావేశంలో జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకాయమ్మ, ఒంగోలు పార్లమెంట్ పరిశీలకులు బత్తుల బ్రహ్మానందరెడ్డి, మాజీ ఎమ్మెల్యే కసుకుర్తి ఆదెన్న, ఒంగోలు పార్లమెంట్ రాష్ట్ర కార్యదర్శి బొట్ల రామారావు, చింతలచెర్వు సత్యనారాయణరెడ్డి, దుంపా చెంచిరెడ్డి, ఉప్పలపాటి ఏడుకొండలు (వేణు), గోనుగుంట రజిని, కూనం గౌతమ్, రాయని వెంకటరావు, పెట్లూరు ప్రసాద్, సయ్యద్ అప్సర్, షేక్ మీరావలి, తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి బాలినేనికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంఎన్‌రెడ్డి కుటుంబ సభ్యులు

సోదరి సరితా జనార్దన్‌రెడ్డి, బేస్తవారిపేట మండలం పిటకాయగుల్ల గ్రామానికి చెందిన ఎం బాలసుబ్బారెడ్డి హాజరై శ్రీలక్ష్మి బాలినేనికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు.







## కంభంలో ప్రశాంతంగా నవోదయ ప్రవేశ పరీక్ష







**(షణ్ముఖ వెలుగు, కంభం, డిసెంబర్ 13)**

మండలంలోని స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాల, గురుకుల పాఠశాల, గర్ల్స్ హై స్కూల్లో శనివారం నిర్వహించిన జవహర్ నవోదయ 2025 ప్రవేశ పరీక్షను ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించినట్లు ఎంఈవో అబ్దుల్ సత్తార్ తెలిపారు. ఆయా కేంద్రాలను పరిశీలించిన ఎంఈవో పరీక్ష సందర్భంగా ఏర్పాటు చేసిన వసతులు, సౌకరాల పట్ల సంతృప్తిని వ్యక్తం చేశారు. గురుకుల పాఠశాల కేంద్రంలో 206 మంది విద్యార్థులకు 75 మంది విద్యార్థులు హాజరు కాగా, 135 విద్యార్థులు గైర్హాజరయినట్లు తెలిపారు. గర్ల్స్ హై స్కూల్లో 216 కు 161, గవర్నమెంట్ హై స్కూల్లో 216 కు 120 మంది విద్యార్థులు హాజరయ్యారని, మూడు కేంద్రాల్లో కలిపి 638 విద్యార్థులకు 356 విద్యార్థులు హాజరుకాగా, 282 మంది విద్యార్థులు గైర్హాజరయినట్లు తెలిపారు.

# చంద్రబాబునాయుడు దయతో మార్కాపురం జిల్లా

## మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

### మార్కాపురం యువత ఆధ్వర్యంలో 2 కే రన్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే కందుల వేలాదిగా తరలివచ్చిన యువత, విద్యార్థులు



**(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 13)**

ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు దయతో మార్కాపురం జిల్లా ఏర్పాటయ్యిందని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి అన్నారు. మార్కాపురం జిల్లా ప్రకటించిన సందర్భంగా పట్టణంలో మార్కాపురం జిల్లా యువత ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 2 కే రన్‌ను ఆయన జండా ఊపి ప్రారంభించారు. ఈ 2 కే రన్‌కు యువత, విద్యార్థులు వేలాదిగా తరలివచ్చారు. ఈ కార్యక్రమం మార్కాపురం పట్టణంలోని సెవెన్ హిల్స్ సెంటర్ నుండి దోర్నాల బస్టాండు మీదగా రథం బజార్ అమ్మవారి శాల గడియార స్తంభం సెంటర్ కంభం బస్టాండ్ కోర్ట్ సెంటర్ మీదుగా ఆర్టీసీ బస్టాండ్ వరకు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి విచ్చేసి అసాంతం ముందుండి కార్యక్రమాన్ని దిగ్విజయం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ఈ ప్రాంత ప్రజలు అందరూ ఎప్పటికీ రుణపడి ఉంటారన్నారు. త్వరలోనే వెలుగొండ ప్రాజెక్టును కూడా పూర్తి చేసి ఈ ప్రాంతాన్ని హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దుతామన్నారు. ఇప్పటికే మూడు వేల కోట్ల రూపాయలతో రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ నియోజకవర్గంలో స్థాపించామని, ప్రత్యక్షంగా మూడు వేల మందికి ఉద్యోగాలు లభిస్తాయని, 30 వేల మంది రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. త్వరలోనే ఈ ప్రాంతానికి మరిన్ని పరిశ్రమలు తీసుకువస్తామని, ఈ ప్రాంతం భవిష్యత్తులో బాగా అభివృద్ధి చెందుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, బిజెపి నియోజకవర్గ ఇన్చార్జి కృష్ణారావు, టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.










# ఈసేవా అర్బన్ ఉద్యోగుల సైకిల్ యాత్ర

## ఒంగోలులో స్వాగతం పలికిన అర్బన్ మీసేవ ఉద్యోగులు







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)

డిసెంబర్ 7వ తేదీ తిరుపతి నుండి ప్రారంభించిన ఈసేవా అర్బన్ ఉద్యోగుల సైకిల్ యాత్ర శనివారం ఒంగోలుకు చేరుకున్న నేపథ్యంలో జిల్లాలోని అర్బన్ మీసేవా ఉద్యోగులందరు ప్రకాశం జిల్లా ఒంగోలు కలక్టరేట్ వద్ద రాష్ట్ర కార్యదర్శి నాగేశ్వరరావుకి ఘన స్వాగతం పలికి వారి సంఘీభావం తెలిపారు. అనంతరం జరిగిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఉద్యోగులు తాము ఎందుకు ఈ సైకిల్ యాత్రచేయవలసి వచ్చినదో నాగేశ్వరరావు మాటల్లో 2003లో సీఎం చంద్రబాబు ప్రారంభించిన ఈసేవా కేంద్రాలను గత వైసీపీ ప్రభుత్వం కేవలం చంద్రబాబు నెలకొల్పారనే ఒక్క కారణంతో కక్ష్యపూరితంగా రాష్ట్రంలోని ప్రభుత్వ అర్బన్ మీసేవా కేంద్రాలను, అందులో పనిచేస్తున్న 607 మంది ఉద్యోగులను తొలగించారు. ఆ ప్రభుత్వంలో ఎన్నిసార్లు వారి చుట్టూ తిరిగినప్పటికి కేవలం చంద్రబాబు పెట్టారనే ఒక్క కారణంతో ఆర్థికశాఖలో రెడీగా ఉన్న ఫైల్‌ను సైతం ముందుకు కదలనీయకుండా ఆపి ఉన్నారు. తదుపరి యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ని మా ఉద్యోగులు ప్రతి జిల్లాలో కలిసినప్పుడు మరల కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే మీకు తిరిగి ఉద్యోగకల్పన ఇస్తామని హామీ ఇచ్చియున్నారు. తరువాత ప్రభుత్వం కొలువు తీరిన తరువాత కూడా మా నాయకులు ఉద్యోగులు ఆయనని కలిసినప్పుడు కూడా మాకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చి ఉన్నారు. ఈ ప్రభుత్వం కూడా ఏర్పడి సుమారు 18 నెలలు గడుస్తున్నప్పటికి మా ఫైల్‌ని అసలు పట్టించుకోనందున మా కుటుంబాలు ఆకలి కోరల్లో చిక్కుకున్న నేపథ్యంలో విధిలేని పరిస్థితిలో మేము తిరుపతి నుండి అమరావతి వరకు సైకిల్ యాత్ర మొదలు పెట్టామన్నారు. అలాగే ఈ నెల 16, 17, 18, 19 తేదీల్లో విజయవాడలో రిలే నిరాహారదీక్షలలో రాష్ట్రంలోని ఉద్యోగులందరు పాల్గొంటారన్నారు. అలాగే యాత్ర ఒంగోలుకి చేరుకున్న నేపథ్యంలో పెద్ద ఎత్తున సిఐటియు నాయకులు, డ్వాక్రా, వివిధ సంఘాల నాయకులు కూడా కలిసి తమ సంఘీభావం తెలిపి ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఈసేవా ఉద్యోగులైన ఆలపాటి శ్రీనివాస్, ఆర్ కె నాయుడు, కిరణ్ నాయుడు, షరీఫ్, మహిళ ఉద్యోగినులు సునీత, పద్మజ, కల్యాణి, మస్తాన్ బి, ఇతర ఉద్యోగులు పాల్గొన్నారు.

# ఆక్రమణలు ఆపిన అధికారులు









(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)

ఒంగోలు మండల పరిధిలోని ముక్తినూతలపాడు 186 సర్వే నెంబర్‌లో సిపిఐ నాయకులు, కొందరు ప్రజలు అనధికారికంగా గుడిసెలు వేస్తున్నారన్న సమాచారంతో సంఘటన స్థలానికి చేరుకొని ఆక్రమణలను ఆపడం జరిగిందని, దీనిపై విచారణ జరిపి చర్యలు తీసుకుంటామని ఒంగోలు ఆర్డీవో లక్ష్మీ ప్రసన్న తెలిపారు. ఒంగోలులోని తహసిల్దార్ కార్యాలయం నందు తహసిల్దార్ పిన్నిక మధుసూదన్ రావు, సర్వేయర్ నాళం వెంకటేశ్వర్లు తో కలిసి ఆర్డీవో లక్ష్మీప్రసన్న మీడియా సమావేశం నిర్వహించారు. సిపిఐ నాయకులతో మాట్లాడడం జరిగిందని ఆ స్థలం ఎన్ఎస్‌పీకి చెందిన ప్రభుత్వ భూమి అని ఆర్డిఓ పేర్కొన్నారు. ప్రభుత్వ భూములను ఆక్రమించే అధికారం ఎవరికి లేదని తెలిపారు. 16వ తేదీ బుధవారం ఒంగోలు ఆర్డిఓ కార్యాలయంలో వారితో సమావేశం నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. వారితో చర్చలు జరిపి, ప్రభుత్వ నియమాల ప్రకారం వారికి ఇళ్ల స్థలాలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఎవరైనా సరే ప్రభుత్వ భూములను ఆక్రమించినట్లయితే చర్యలు తప్పవని పేర్కొన్నారు. ప్రజలకు నివేశ స్థలాలు లేవని సిపిఐ నాయకులు తమ దృష్టికి తీసుకొని వచ్చారని వారికి ప్రభుత్వం ద్వారా నివేశ స్థలాలు అందే విధంగా చూస్తామన్నారు.

# పొగాకు ముఠా కూలీలందరికీ ప్రభుత్వ రక్షణ చట్టం, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి

### ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డికి వ్యవసాయ కార్మిక సంఘం వినతి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)

పచ్చాకు (పొగాకు) ముఠా కూలీలకు ప్రభుత్వం రక్షణ చట్టం చేయాలని, ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా బృందం ఒంగోలు పార్లమెంటు సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి కి వినతిపత్రం అందించారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కంకణాల ఆంజనేయులు, జిల్లా అధ్యక్షులు నెరుసుల వెంకటేశ్వర్లు, జిల్లా నాయకులు కె. వెంకటేశ్వర్లు శనివారం ఎంపీ కార్యాలయంలో శ్రీనివాసులురెడ్డిని కలిసిన సందర్భంగా వారు మాట్లాడుతూ పొగాకు పంటను అసరా చేసుకొని దేశంలో 60 లక్షల మంది రైతులు, సుమారు రెండు కోట్ల మంది కూలీలు, 85 లక్షల మంది బీడీ, ఇతర కార్మికులు, 75 లక్షల మంది వివిధ రకాల వ్యాపారాలు చేసేవారు. మొత్తం నాలుగున్నర కోట్ల మంది అనేక రకాల పనులు చేస్తూ జీవిస్తున్నారని తెలిపారు. తద్వారా సుమారుగా లక్ష కోట్ల రూపాయలు ప్రభుత్వానికి అమ్మకం పన్నుల రూపంలో చేరుతుందని అన్నారు. పొగాకు ఎగుమతి ద్వారా కేంద్ర ప్రభుత్వానికి గత సంవత్సరం రూ.16,786 కోట్లు విదేశీ మారక ద్రవ్యం లభించిందని తెలిపారు. ప్రభుత్వాలకు ఇంత ఆదాయం రావడానికి కారకులైన పొగాకు ముఠా కూలీలకు ఎటువంటి రక్షణ లేకపోయిందని అన్నారు. ప్రకాశం జిల్లాలో 1,50,000 ఎకరాలలో పొగాకు పంట పండుతుందని అన్నారు. 70 వేల మంది పైగా ముఠా కూలీలు నాలుగు నెలల పాటు ఆకు కొట్టి, అల్లి, క్యూరింగ్ చేసి, బేళ్ళు కట్టే వరకు వివిధ రకాల పనులు చేస్తున్నారని తెలిపారు. కోట్లాది మందికి ఉపాధి కల్పిస్తూ, వేలకోట్లు విదేశీ మార్గ ద్రవ్యం, పన్నుల రూపంలో ప్రభుత్వాలకు వస్తున్న ఆదాయాన్ని కూడబెట్టుకుంటున్న ప్రభుత్వం దానికి ప్రధాన కారకులైన కష్టజీవులపట్ల నిర్దయగా వ్యవహరించటం విచారకరమని అన్నారు. పనిచేస్తున్న క్రమంలో ఆకు కొట్టి, ట్రాక్టర్ల మీద తీసుకు వస్తున్నప్పుడు ప్రమాదాలకు గురై ప్రతి సంవత్సరం పదుల సంఖ్యలో ప్రాణాలు కోల్పోవడం, కాళ్ల చేతులు జరగటం జరుగుతున్నదని తెలిపారు. పని చేయించుకునే రైతు ఏదైనా దయాదాక్షణ్యంతో సహకరించటం తప్ప ప్రభుత్వం వైపు నుంచి వీరికి ఎటువంటి రక్షణ లేదని అన్నారు. కనీసం ఇన్సూరెన్స్ కూడా లేదని తెలిపారు. అర్జీని పరిశీలించిన ఎంపీ కూలీలందరికీ జీవిత బీమా కల్పించేటువంటి ప్రయత్నం ప్రభుత్వం వైపు నుంచి జరిగేలా చూస్తామని అన్నారు.

# మార్కాపురం జిల్లా చేయడం అభినందనీయం



(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 13)

మార్కాపురంను జిల్లా చేయడం అభినందనీయమని టిడిపి నాయకులు పేర్కొన్నారు. మార్కాపురంను జిల్లాగా ప్రకటించడం పట్ల మండలంలోని గొల్లపల్లి గ్రామ పంచాయతీలో టిడిపి శ్రేణులు సంబరాలు చేసుకున్నారు. ఎన్నికల ముందు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలు తమ మాటకు కట్టుబడి మార్కాపురంను జిల్లా చేశారన్నారు. దీంతో వెనుకబడ్డ మార్కాపురం నియోజకవర్గం అభివృద్ధి చెందుతుందన్నారు. అందుకు కృతజ్ఞతగా ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దోర్నాల అంజిరెడ్డి, మెడికల్ కౌన్సిల్ మెంబర్ డాక్టర్ స్వర్ణ గీత, తెలుగు రైతు రాష్ట్ర కార్యదర్శి ఆవులూరి యలమంద, జిల్లా ముస్లిం మైనార్టీసెల్ అధ్యక్షులు షేక్ రసూల్ మహమ్మద్, మాదాలవారిపాలెం సొసైటీ ప్రెసిడెంట్ యర్రంరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి కాటూరి శ్రీను, తానికొండ వెంకట్రావు, ముని శ్రీనివాసులు, గ్రామ నాయకులు కాట వెంకటేశ్వరరెడ్డి, రవిచంద్ర, రమణారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# సిఐటియు అఖిల భారత 18వ మహాసభలను జయప్రదం చేయాలి



(షణ్ముఖ వెలుగు, చీమకుర్తి, డిసెంబర్ 13)

ఈ నెల డిసెంబర్ 31 నుండి జనవరి 4 వరకు విశాఖపట్నంలో జరగబోయే సిఐటియు అఖిల భారత18వ మహాసభలను జయ ప్రదం చేయాలని, బహిరంగ సభలో ఎక్కువ సంఖ్యలో కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు జిల్లా నాయకులు పల్లాపల్లి ఆంజనేయులు కోరారు. చీమకుర్తి లోని సివిల్ సప్లై గూడెం వద్ద ముఠా వర్కర్స్ తో మాట్లాడుతూ సిఐటియూ 1970లో ఏర్పడిన తర్వాత మొదటిసారిగా మన రాష్ట్రంలో అఖిలభారత మహాసభలు జరుగుతున్నాయని ఈ మహాసభల్లో కార్మిక వర్గం ఎదుర్కొంటున్న సమస్యలను చర్చిస్తుంది స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాల కార్మిక వర్గం ఎన్నడు ఇన్ని కష్టాలు ఎదుర్కోలేదని పాలకులు పెట్టబడి దారులు ఒక్కటై కార్మిక వర్గం పై దాడి చేస్తున్నారు అని సంపద సృష్టించేది శ్రామికవర్గమే యావత్తు కార్మిక వర్గం ఒకటైతే ఉత్పత్తి స్తంభించిపోతాయి యావత్తు కార్మిక వర్గాన్ని ఐక్యం చేసి కార్మిక హక్కుల కోసం దేశవ్యాప్తంగా పోరాడే మహత్తర కర్తవ్యాలను ఎలా నిర్వహించాలో ఈ మహాసభల్లో చర్చిస్తుందని భవిష్యత్తు కార్య చరణ రూపొందిస్తుందని ఈ మహాసభలు జయప్రదానికి కార్మిక వర్గం ఆర్థిక సహాయ, సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సివిల్ సప్లై ముఠా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బిందె ఆంజనేయులు, నాగరాజు, బ్రహ్మయ్య, వెంకయ్య, కార్మికులు పాల్గొన్నారు.

# అన్నా రాంబాబుని మర్యాదపూర్వకంగా కలిసిన షంషేర్ అలీ బేగ్



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 13)

రాష్ట్ర వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సెక్రటరీగా షంషేర్ అలీ బేగ్ నియమితులైన సందర్భంగా ఆయన శనివారం మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ ఇన్‌చార్జ్ అన్నా రాంబాబుని మర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. ఈ సందర్భంగా పార్టీ బలోపేతానికి చేసిన సేవలను గుర్తుచేస్తూ, అన్నా రాంబాబు వారి నాయకత్వం, కష్టపడి పని చేసే తత్వం ప్రతి కార్యకర్తకు ఆదర్శమని షంషేర్ అలీ బేగ్ ప్రశంసించారు. అలాగే తనపై చూపిన నమ్మకం, ప్రోత్సాహానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నా రాంబాబు మాట్లాడుతూ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి నాయకత్వంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని, ప్రతి కార్యకర్త సమష్టిగా పనిచేసి పార్టీ లక్ష్యాలను సాధించాలని పిలుపునిచ్చారు.

## జెండర్ సమానత్వం పై అవగాహన ర్యాలీ



(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 13)
మండలంలోని నాయుడుపల్లి గ్రామంలో డిఆర్డిఏ వెలుగు ఎపిఎం పిచ్చయ్య ఆధ్వర్యంలో జండర్ సమానత్వం పై జాతీయ ప్రచారంలో భాగంగా డ్వాక్రా మహిళలతో కలిసి శనివారం ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మహిళలతో కలిసి జండర్ సమానత్వం ప్రతిజ్ఞ చేశారు. ఏపీఎం పిచ్చయ్య మాట్లాడుతూ బాల్య వివాహాలు జరిపించకుండా అరికట్టాలని తెలిపారు. ఆడ పిల్లలపై వివక్షత చూపించకుండా వారికి విద్యనందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం పిచ్చయ్య, మార్కెట్ యార్డ్ చైర్మన్ మాలపాటి వెంకటరెడ్డి, మార్కాపురం పిఎసిఎస్ అధ్యక్షులు జవ్వాజి రామాంజులరెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు కాకర్ల శ్రీనివాసులు, గ్రామ నాయకులు శ్రీనివాస్‌రెడ్డి, వెంకట్‌రెడ్డి, వెలుగు ఎల్‌సి కే నాగభూషణరావు, వివోఏలు, డ్వాక్రా సంఘాల మహిళలు పాల్గొన్నారు.

## ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన గ్రంథాలయ చైర్‌పర్సన్ సుచిత్ర వీరయ్య చౌదరి



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)
ఒంగోలులోని మాగుంట కార్యాలయంలో శనివారం ఉదయం పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డిని గ్రంథాలయ చైర్‌పర్సన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత సుచిత్ర వీరయ్య చౌదరి మర్యాదపూర్వకంగా కలిశారు. ఆమెతో పాటు రైతు అధ్యక్షుడు ఇంటూరి శ్రీనివాసరావు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ సంస్థ నూతన చైర్‌పర్సన్ ముప్పవరపు సుచరిత వీరయ్య చౌదరికి శుభాకాంక్షలు





(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)
ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ నూతన చైర్‌పర్సన్‌గా నియమింపబడిన ముప్పవరపు సుచరిత్ర వీరయ్య చౌదరిని శనివారం మర్యాదపూర్వకంగా ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి జీవి శివారెడ్డి, యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు పీ వీ సుబ్బారెడ్డి ,గ్రంథాలయ సిబ్బంది అందరూ కలసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యదర్శి ద్వారా గ్రంథాలయ సంస్థ ఎదుర్కొంటున్న సమస్యలు శ్రద్ధగా విని తను బాధ్యతలు చేపట్టిన తర్వాత అన్నీ పరిష్కరించి అందరి సహకారంతో ప్రకాశం జిల్లా గ్రంథాలయ సంస్థను అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళ్లి రాష్ట్రంలోనే మన జిల్లాకు మంచి పేరు తీసుకొస్తామని తెలిపారు.

# సిపిఐ ఆధ్వర్యంలో ఒంగోలులో భూ పోరాటం



**నివేశిత స్థలాల కై వందలాదిగా తరలివచ్చిన పేదలు**
**11 ఎకరాల ఇనాం భూమిలో ఎర్రజెండాలు**
**భూమిని చదును చేసి ఆక్రమించేందుకు సిద్ధమైన పేదలు**
**అడ్డుకున్న పోలీసులు, అధికారులు**
**సిపిఐ నాయకులు, పోలీసులు మధ్య వాగ్వివాదం**
**జాతీయ రహదారిపై భైటాయినంచిన మహిళలు**
**భూ పోరాటానికి నాయకత్వం వహించిన**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి ఈశ్వరయ్య, జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ,**
**సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు**







(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)
సిపిఐ ఆధ్వర్యంలో పేదలు ఇనాం భూమిని ఆక్రమించారు. సర్వేనెంబర్ 186, 187, 188 లో 11 ఎకరాల భూమిలో ఎస్టి, ఎస్సీ, బిసి, మైనార్టీ లకు చెందిన పేదలు సిపిఐ జెండాలు పాతారు. అడ్డుగా ఉన్న చెట్లను, రాళ్లను తొలగించారు. స్థలాన్ని చదును చేశారు. దీంతో విషయం తెలుసుకున్న రెవెన్యూ యంత్రాంగం, పోలీసు సిబ్బంది ఆగమేఘాల మీద ఘటన స్థలానికి విచ్చేసి వెంటనే ఖాళీ చేయాలని హుకుం జారీ చేశారు. పేదలు దీనికి ససేమిరా అనటంతో బలవంతంగా భూమిలోనుండి లాగివేసేందుకు పోలీసులు ప్రయత్నించారు. దీంతో సిపిఐ నాయకులు, పోలీసుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. పేదల పట్ల పోలీసులు, అధికారులు దురుసుగా ప్రవర్తిస్తున్న తీరుని చూసి పేద మహిళలు జాతీయ రహదారిపై కూర్చొని తమ నిరసన తెలియజేశారు. సమస్య పరిష్కారానికి తహసిల్దార్ కార్యాలయం వద్దకు రావాలని అధికారులు చేసిన విజ్ఞప్తి మేరకు ఘటన స్థలం నుండి పేదలు సంకలో చంటి బిడ్డలతో, ఎర్ర జండాలతో తాసిల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం ఆర్డిఓ, తహసిల్దార్, రెవెన్యూ అధికారులు తమకు బుధవారం వరకు సమయం ఇవ్వాలని, రికార్డులన్నీ పరిశీలించి పేదలకు న్యాయం చేస్తామని, లబ్ధిదారుల లిస్టు కూడా ఇవ్వాలని సిపిఐ నాయకులను కోరారు.



**ఉంటే స్థలంలో ఉంటాం... లేకుంటే జైళ్ల గోడల మధ్యన ఉంటాం**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య**

ఈ సందర్భంగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి గుజ్జుల ఈశ్వరయ్య మాట్లాడుతూ కళ్యాణ మండపాలు, పెట్రోల్ బంకులు, హాస్పిటల్ నిర్మాణాలకు భూములు ఆక్రమిస్తే స్పందించని రెవెన్యూ అధికారులు, పోలీసులు పేదలు ఇళ్ల స్థలాల కోసం వస్తే వారిపై దౌర్జన్యం చేయటానికి వస్తారా అని ఆగ్రహం వ్యక్తం చేశారు. గత రెండు సంవత్సరాలుగా కూటమి ప్రభుత్వం గ్రామీణ ప్రాంతంలో మూడు సెంట్లు, పట్టణ ప్రాంతంలో దుండి సెంట్లు పేదలకు నివేశిత స్థలాలు ఇస్తానని ఇచ్చిన హామీని నిలబెట్టుకోవటంలో విఫలమైందన్నారు. దీంతో పేదలు భూ పోరాటాలకు సిద్ధమయ్యారని పేర్కొన్నారు. ఒంగోలు నగరంలో 20 సంవత్సరాల క్రితం పేదలకు నివేక్షిత స్థలాలు ఇచ్చారన్నారు. ఆ ఇళ్లల్లో కుటుంబాలు పెరిగి పేదలు ఇరుకు ఇళ్లల్లో దుతరేమైన జీవితాన్ని అనుభవిస్తున్నారన్నారు. గత ప్రభుత్వం రూ. 400 కోట్లు ఖర్చు చేసి 20 వేల మందికి ఇంటి పట్టాలు ఇచ్చిందన్నారు. గత రెండు సంవత్సరాలుగా ఆయా స్థలాలలో ఒక్క ఇటుక పేర్చలేదన్నారు. మరోపక్క 2014లో అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టిడ్కో గృహాల నిర్మాణాలు చేపట్టారని, తిరిగి అధికారంలోకి చంద్రబాబు నాయుడు వచ్చిన వాటిని పూర్తి చేసి లబ్ధిదారులకు అందించడంలో విఫలమయ్యారని ధ్వజమెత్తారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అనేక పర్యాయాలు పేదలు నివేశిత స్థలాల కోసం అర్జీలు పెట్టుకున్నారన్నారు. అర్జీలకు దుమ్ము పడుతుంది తప్ప, వాటి దుమ్ము దులిపే నాయకుడు కరువయ్యారన్నారు. నివేశిత స్థలాల కోసం పేదలు భూ పోరాటాలు చేస్తుంటే దేశద్రోహులను, ఉగ్రవాదులను, గజ దొంగలను, రేపిస్టులను చూసినట్టుగా పేదలను చూస్తూ డ్రోన్ కెమెరాల ద్వారా పోలీసులు చిత్రీకరించటం ఏంటని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెద్దలు రాబందుల లెక్క ప్రభుత్వ స్థలాలపై కబళించి ఆక్రమిస్తున్న రెవెన్యూ అధికారులు, పోలీసులకు చీమకుట్టినట్టైనా లేదని ధ్వజమెత్తారు. పేదలకు భూమి దక్కేవరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఆక్రమించిన స్థలంలోనే పేదలకు నివేక్షిత స్థలాలు ఇవ్వాలన్నారు. 20 సంవత్సరాల క్రితం ఇచ్చారని నెపం చూపవద్దన్నారు. పేదలకు నివేక్షిత స్థలాలు దక్కే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎం ఎల్ నారాయణ, సహాయ కార్యదర్శి ఆర్ వెంకట్రావు, ఒంగోలు నగర కార్యదర్శి శ్రీరామ్ శ్రీనివాసులు, జిల్లా కార్యవర్గ సభ్యులు ఆర్ రామకృష్ణ, మౌలాలి, సాలర్, నల్లూరి మురళి, ఎం విజయ, ముత్తన అంజయ్య, దాసరి అంజయ్య, సుబ్బారెడ్డి, నూనె జగన్మోహన్‌రావు, ప్రభాకర్, అనంతలక్ష్మి, కట్టా ఆంజనేయులు, ఈసా సీతారామయ్య, మద్దులూరి లక్ష్మయ్య, తదితరులు పాల్గొన్నారు.

# టీడీపీ జిల్లా కార్యాలయంలో ప్రజాదర్బార్ పాల్గొన్న ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్‌రావు

**ప్రజల సమస్యలు తెలుసుకొని,**
**వారి నుండి నేరుగా వినతులు స్వీకరించిన ఎమ్మెల్యే**

(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)
ఒంగోలు నియోజకవర్గంలోని ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయిలోనే పరిష్కరించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం కృషి చేస్తోందని దామచర్ల జనార్దన్‌రావు పేర్కొన్నారు. శనివారం ఎమ్మెల్యే నివాసం నందు ప్రజా ధర్బార్ కార్యక్రమం నిర్వహించబడింది. ఈ సందరరేగా నియోజకవర్గం నుండి పెద్ద సంఖ్యలో ప్రజలు హాజరై తమ సమస్యలు, వినతులను ఎమ్మెల్యేకి తెలియజేశారు. పెన్షన్లు, ఇళ్ల స్థలాలు, రుణాల మంజూరు, వివిధ సంక్షేమ పథకాల ప్రయోజనాలు, గ్రామాభివృద్ధికి సంబంధించి ఎదురవుతున్న ఇబ్బందులపై వచ్చిన విజ్ఞప్తులను ఎమ్మెల్యే స్వయంగా స్వీకరించి వెంటనే స్పందించారు. సంబంధిత అధికారులను పిలిచి ప్రత్యక్షంగా ఆదేశాలు జారీ చేసి, ప్రజలకు త్వరితగతిన పరిష్కారం అందేలా చర్యలు తీసుకున్నారు.







## 17 నుంచి గీతా మందిరంలో ధనుర్మాస మహోత్సవాలు ప్రారంభం




(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)
ఈ నెల 17వ తేదీ నుంచి ధనుర్మాస మహోత్సవాలను ఒంగోలు గాంధీరోడ్డులోని గీతా మందిరంలో నిర్వహిస్తున్నట్లు మందిరం అధ్యక్షులు తాత శ్రీనివాసులు తెలిపారు. టిటిడి అళ్వార్ దివ్య ప్రబంధ ప్రాజెక్టు ఉపన్యాసకులు స్వరంకంకణ గ్రహీత, బ్రహ్మశ్రీ పొన్నూరు వేంకట శ్రీనివాసులు చే తిరుప్పావై ప్రవచనం ఏర్పాటు చేశామని అన్నారు. గీతా మందిరం భక్త బృందం నిర్వాహకురాలు కె.సురేఖ మాట్లాడుతూ ఉదయం 7 గంటల నుంచి భగవద్గీత పారాయణం, తిరుప్పావై పారాయణం నిర్వహించడం జరుగుతుందని, 8.30 నిముషముల నుంచి పొన్నూరు వేంకట శ్రీనివాసులు చే తిరుప్పావై ప్రవచనం జరుగుతుందని అన్నారు. ఈనెల 17వ తేదీ నుంచి జనవరి 14వ తేదీ వరకు తిరుప్పావై పారాయణం, ప్రవచనం నెల రోజులపాటు జరుగుతుందని అన్నారు. ధనుర్మాసంలో వచ్చే ప్రధానమైన పండుగలు ముక్కోటి ఏకాదశి, జ్యోతుల ఉత్సవం, కూడారై మహోత్సవం గోదా శ్రీ రంగనాధుల కళ్యాణం అత్యంత వైభవంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రతిరోజు భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని ధనుర్మాస మహోత్సవాలను విజయవంతం చేయవలసిందిగా కోరారు. గీతా మందిరంలో జరిగిన బ్యానర్ ఆవిష్కరణ కార్యక్రమంలో గీతా మందిరం భక్త బృందం కె.కృష?, దోగిపర్తి సుబ్రమణ్యం, రాజరాజేశ్వరి, గుర్రం రాజేష్, చీమకుర్తి శివప్రసాద్, మోహన్ రావు, గుప్తా, అనసూయాదేవి, దేసు అరుణ కుమారి, తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం విక్రయించిన 4 గంటల్లోనే రైతు ఖాతాల్లో నగదు జమ




**నడిగడ్డలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన జీవి**
**రైతును నట్టేట ముంచిన వైసిపి ప్రభుత్వం**
**ప్రభుత్వ చీఫ్ విప్ జీవి**
**ధాన్యం విక్రయించిన నాలుగు గంటల్లోనే**
**రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ**
**ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు**



**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 13)**

ధాన్యం విక్రయించిన నాలుగు గంటలలోనే రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నగదు జమ చేయడం జరుగుతుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవీ ఆంజనేయులు పేర్కొన్నారు. డిఆర్డిఏ వెలుగు, సివిల్ సప్లయర్స్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మండలంలోని నడిగడ్డ గ్రామంలో డ్వాక్రా సంఘం ద్వారా ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రభుత్వ చీఫ్ ఎప్ జీవి ఆంజనేయులు ప్రారంభించారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ ధాన్యం కొనుగోలు ప్రక్రియను ప్రభుత్వం మరింత సులభతరం చేసిందని, రైతుల సమయం వ ృధా కాకుండా వాట్సాప్ ద్వారా సేవలు అందిస్తుందన్నారు. రైతులకు ప్రభుత్వానికి మధ్యలో దళారి వ్యవస్థ లేకుండా కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆర్ బి కే, సొసైటీలు, యార్డుల్లో, వెలుగు డ్వాక్రా సంఘాల ద్వారా కేంద్రాలు ఏర్పాటు చేసి రైతులు గంటల తరబడి వేచి ఉండకుండా ధాన్యం కొనుగోలు చేస్తున్నారని తెలిపారు. ధాన్యం అమ్మిన నాలుగు గంటల్లో నగదు జమ అవుతుందని, సాంకేతిక సమస్య ఉంటే 24 గంటల్లోపు రైతు ఖాతాల్లో తప్పనిసరిగా నగదు జమ అవుతున్నాయని తెలిపారు. డ్వాక్రా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు కేంద్రాలను పల్నాడు జిల్లాలో మొట్టమొదటిసారిగా వినుకొండ లో ప్రారంభించడం సంతోషకరమన్నారు. నియోజకవర్గంలో 23 ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందని, వెలుగు ద్వారా మరో అయిదు కేంద్రాలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. డ్వాక్రా సంఘాల ద్వారా ధాన్యం కొనుగోలు జరగటం వలన దళారుల ప్రమేయం తగ్గి రైతులు సరైన ధర పొందడంతో పాటు, కొంత డ్వాక్రా సంఘాల మహిళలకు మేలు జరుగుతుందని వివరించారు. క్వింటా ధాన్యం రూ.2389, 75 కిలోల ధాన్యం రూ.1792 ప్రభుత్వం నిర?యించిన ధరకు కొనుగోలు జరుగుతున్నాయన్నారు. గత వైసిపి ప్రభుత్వం రైతులను నట్టేట ముంచిందని ఆయన ధ్వజమెత్తారు. వైసిపి పాలనలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడంలో నిర్లక్ష్యం వహించడం, రైతులకు మద్దతు ధర కల్పించకపోవడం వలన రైతుల తీవ్రంగా నష్టపోయారని గుర్తు చేశారు. రైతులు నష్టపోకుండా కూటమి ప్రభుత్వం ధాన్యం కొనుగోలు సులభతరం చేసి గ్రామీణ ప్రాంతాల్లో కూడా కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. కార్యక్రమంలో నాయకులు, వ్యవసాయ శాఖ అధికారులు, డ్వాక్రా సంఘాల మహిళలు, తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ కార్యకర్త కుటుంబానికి బీమా చెక్కు అందజేసిన ప్రభుత్వ చీఫ్ విప్ జీవీ







**(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 13)**

వినుకొండ మండలం నడిగడ్డ గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ కార్యకర్త గాడిపర్తి నాగలక్ష్మి ఇటీవల ప్రమాదవశాత్తు మరణించడం జరిగింది. శనివారం ప్రభుత్వ చీఫ్ విప్ శ్రీ జీవీ ఆంజనేయులు నడిగడ్డ గ్రామంలోని కుటుంబాన్ని పరామర్శించారు. తెలుగుదేశం పార్టీ 100 సభ్యత్వ ప్రమాద భీమా పథకం కింద కుటుంబానికి రూ.5 లక్షల చొప్పున మొత్తం నగదును చెక్కు రూపంలో వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా జీవీ మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేస్తూ మ ృతి చెందిన కార్యకర్త కుటుంబాలకు అండగా ఉండడం పార్టీ బాధ్యత అని తెలిపారు. మృతి చెందిన కార్యకర్త సేవలను గుర్తు చేసుకుంటూ, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. కష్టకాలంలో టీడీపీ ఎల్లప్పుడూ కార్యకర్త కుటుంబానికి అండగా ఉంటుందని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల వసతి గది పరిశీలన



**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)**

అన్నవరప్పాడులోని సాంఘిక సంక్షేమ శాఖ ప్రభుత్వ బాలుర వసతి గృహం నెంబర్ 7ను శనివారం రాత్రి జిల్లా రెవెన్యూ అధికారి చిన ఓబులేసు ఆకస్మికంగా సందర్శించి విద్యార్థులకు కల్పిస్తున్న వసతులు గురించి ఆరా తీశారు. ఈ సందర్భంగా వంట గదిని, తాగునీటి వసతులను, మరుగుదొడ్లను, స్టోర్ గదిని పరిశీలించారు. వసతి గృహంలో ఉన్న విద్యార్థులతో మాట్లాడి మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా, ప్రతి నెలా వైద్యులు వస్తున్నారా లేదా, వారి ఆరోగ్య పరిస్థితులు, కల్పిస్తున్న వసతులు గురించి అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు మాకు వసతులు బాగున్నాయని, ప్రతి నెలా వైద్యులు వచ్చి పరీక్షలు చేసి వెళతారని డీఆర్వోకు చెప్పడం జరిగింది. జిల్లా రెవెన్యూ అధికారి విద్యార్థులతో కలసి భోజనం చేయడం జరిగింది. విద్యార్థులకు వసతులు కల్పించడంలో నిర్లక్ష్యం వహించరాదని వసతి గృహం సిబ్బందికి సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు బాలుర వసతి గృహంను పరిశీలించడం జరిగిందన్నారు. వసతులు, భోజనం పట్ల ఆయన సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ వసతి గృహంలో మొత్తం 95 మంది విద్యార్థులు ఉన్నారు. ఆయన వెంట సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ లక్ష్మా నాయక్, ఏఎస్‌డబ్ల్యూవో టి లింగయ్య, హెచ్‌డబ్ల్యూవో డి అంకబాబు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.










## మందుబాబులకు జరిమానా




**(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)**

ప్రకాశం జిల్లా ఎస్పీ వి హర్షవర్ధన్ రాజు ఉత్తర్వుల మేరకు విజుబుల్ పోలీసింగ్, వాహన తనిఖీలలో భాగంగా ఒంగోలు ట్రాఫిక్ పోలీస్ వారు చెక్ చేస్తుండగా మద్యం సేవించి వాహనాలు నడుపుతూ పట్టుబడిన వారిలో 78 మందిని శనివారం కోర్ట్ వారి వద్ద హాజరు పరిచారు. 76 మంది వాహనదారులకు ఒక్కొక్కరికి రూ.10 వేలు చొప్పున రూ.7,60,000 జరిమానా, ఇద్దరికి ఒక్క రోజు జైలు శిక్ష విధించినారని, ఒంగోలు ట్రాఫిక్ సీఐ ఎస్ జగదీష్ ఓ ప్రకటనలో తెలిపారు. ఇందులో భాగంగా ఎవరు కూడా మద్యం సేవించి వాహనాలు నడపరాదని, హెల్మెట్ లేకుండా, సీట్ బెల్ట్ ధరించకుండా వాహనాలు నడపరాదని, ట్రిపుల్ రైడింగ్ చేయరాదని, వాహనాలను అతి వేగంగా నడపరాదని, మైనర్ డ్రైవింగ్ చేయరాదని, వాహనదారులందరూ ఎంవీ యాక్ట్ రూల్స్ పాటించి సురక్షితంగా గమ్యం చేరుకోవాలని ఈ సందర్భంగా తెలియజేశారు.

## పొదిలి కాపునాడు టౌన్ ప్రెసిడెంట్‌గా వెలుగోలు కాశీ విశ్వనాథ్



**(షణ్ముఖ వెలుగు, పొదిలి, డిసెంబర్ 13)**

ఒంగోలు కాపునాడు కార్యాలయంలో శనివారం జరిగిన సమావేశం సందర్భంగా పొదిలి టౌన్‌కు సంబంధించి టౌన్ ప్రెసిడెంట్‌గా వెలుగోలు కాశీ విశ్వనాథ్‌ని అధికారికంగా నియమించారు. ఈ బాధ్యతను స్వీకరించిన కాశీ విశ్వనాథ్, కాపు సమాజం అభివృద్ధి, ఐక్యత, స్వాభిమానాన్ని మరింతగా పెంపొందించే దిశగా కట్టుబడి పని చేస్తారని మా నమ్మకమని నాయకులు అన్నారు. కాపునాడు కార్యకలాపాలను పట్టణ స్థాయి నుండి బలోపేతం చేయడానికి, యువత భాగస్వామ్యాన్ని పెంచడానికి, సమాజానికి అవసరమైన సేవలు అందించడానికి కాశీ విశ్వనాథ్ నాయకత్వం ఉపయోగపడుతుందని ఆశిస్తున్నామన్నారు. కొత్త బాధ్యతలందుకున్న వెలుగోలు కాశీ విశ్వనాథ్‌కి హృదయపూర్వక అభినందనలు తెలియజేస్తూ, అన్ని కాపునాడు నాయకులు, కార్యకర్తలు తమ పూర్తి సహకారం అందించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రకాశం జిల్లా కాపునాడు అధ్యక్షులు పోగులు మల్లికార్జునరావు, జనరల్ సెక్రటరీ దాసరి పిచ్చయ్య నాయుడు, జిల్లా యువజన అధ్యక్షులు బండారు సురేష్, ఉపాధ్యక్షులు చెంగలశెట్టి సుధాకర్, గారా నారాయణ, ఒంగోలు నగర మహిళా అధ్యక్షురాలు నగుబోతు నిర్మల, తోట కృష్ణవేణి, లక్ష్మీ ప్రసన్న, తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా భారతీయ భాషా ఉత్సవ్ కార్యక్రమం






**(షణ్ముఖ వెలుగు, హనుమంతునిపాడు, డిసెంబర్ 13)**

మండలంలోని పీఎం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మహమ్మదాపురం నందు ఘనంగా భారతీయ భాషా ఉత్సవ్ కార్యక్రమం నిర్వహించారు. ప్రముఖ కవి, స్వాతంత్ర్య సమర యోధుడు, సంఘ సంస్కర్త సుబ్రహ్మణ్య భారతి జన్మదినోత్సవం సందర్భంగా పాఠశాలలో భాషా మేళ ఉత్సవం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాధాకృష్ణ, సుబ్రహ్మణ్య భారతి జీవిత చరిత్రను, స్వాతంత్ర్య పోరాటంను, సంఘ సేవను విద్యార్థులకు వివరించి చెప్పారు. పాఠశాలలో వక్త ృత్వ, వ్యాసరచన, చిత్రలేఖనం వంటి పోటీలను నిర్వహించారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు, భారతీయ సంస్కృతీ వస్త్రధారణ చూపరులను ఎంతగానో ఆకట్టుకుంది. ఈ పోటీలలో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాలను పొందిన విద్యార్థులకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## జాతీయ పెన్షనర్స్ డే ను జయప్రదం చేయండి



(షణ్ముఖ వెలుగు, బద్వేల్, డిసెంబర్ 13)

బద్వేల్ పట్టణంలోని విశ్రాంతి ఉద్యోగుల సంఘం కార్యాలయంలో జరిగే జాతీయ పెన్షన్ దినోత్సవాన్ని జయప్రదం చేయాలని బద్వేల్ విశ్రాంత ఉద్యోగుల సంఘం అధ్యక్షులు ఎద్దుల రామసుబ్బారెడ్డి తెలిపారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ విశ్రాంత ఉద్యోగులకు 1982లో డి ఎస్ నకర గారు సుప్రీంకోర్టులో పోరాటం చేసి సుప్రీంకోర్టు న్యాయమూర్తులైన చంద్ర చూడు ఆధ్వర్యంలో పెన్షన్లు అందరికీ పెన్షన్ అదే విధంగా కృషి చేసిన నకర కి ధన్యవాదాలు తెలుపుతూ ఆయనకు రుణపడి ఉన్నామని ఆయన కృషి ఫలితం నేడు విశ్రాంత ఉద్యోగులు పెన్షన్ పొందుతున్నారన్నారు. పెన్షన్ అనేది హక్కు అని భిక్ష కాదని పోరాటం సరిపిన డిఎస్ నగర కి మేమంతా ఎంతో కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. అందుకు అనుగుణంగా బద్వేల్ పట్టణంలోని విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యాలయంలో 75 సంవత్సరాలు నిండిన 11 మంది విశ్రాంత ఉద్యోగులకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. ఈ కార్యక్రమానికి ఉపకజానాధికారి, మున్సిపల్ కమిషనర్, బ్యాంకు మేనేజర్, ఎన్జీవో అధ్యక్షులు నరసింహారెడ్డి గ్రామీణ బ్యాంకు మేనేజర్ హాజరవుతున్నట్లు తెలిపారు. మీటింగు అనంతరం భోజనం కార్యక్రమం ఏర్పాటు చేసినట్టు తెలియజేశారు. విశ్రాంత ఉద్యోగులకు జీవన ప్రమాణ కార్యక్రమం ముఖ్యంగా ఆఫీసులో చేయబడునని, ఆ కార్యక్రమం జనవరి 1 నుంచి ప్రతి ఒక్క పెన్షనర్లు విధిగా వచ్చి లైఫ్ సర్టిఫికెట్ పొందే విధంగా చేశామన్నారు. ఈ కార్యక్రమంలో విశ్రాంత ఉద్యోగుల సంఘం కార్యదర్శి కత్తి బ్రహ్మయ్య, కోశాధికారి గంగన్న, ఉపాధ్యక్షులు ముండ్లపాటి పిచ్చయ్య, సభ్యులు సుబ్బయ్య, జమాలుద్దీన్, తదితరు పాల్గొన్నారు.

# పని చేసే వారిని ఆశీర్వదించండి

# మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి





(షణ్ముఖ వెలుగు, మార్కాపురం ఇన్‌ఛార్జి, డిసెంబర్ 13)

పని చేసే వారిని ఆశీర్వదించండి అని మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి పేర్కొన్నారు. మార్కాపురం పట్టణంలోని 29 వ వార్డులో చంద్రన్న మార్కాపురం జిల్లా ప్రకటించిన సందర్భంగా మార్కాపురం ఎమ్మెల్యే శనివారం మార్కాపురం పట్టణంలోని 29 వ వార్డ్‌లో చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ అప్పట్లో ప్రత్యేక జిల్లా కోసం 63 రోజుల పాటు ఉద్యమం చేశామని, చివరికి నిరాహార దీక్షలు చేసిన తర్వాత అమరావతికి సైకిల్ యాత్ర ప్రారంభించినప్పుడు పోలీసులు అరెస్టు చేశారన్నారు. తదనంతరం ఉద్యమ తీవ్ర రూపం తెలిసిన మన పెద్దాయన నారా చంద్రబాబునాయుడు తన జన్మదిన సందర్భంగా ఆ రోజు ప్రజల నుంచి వచ్చిన స్పందన చూసి ప్రత్యేక మార్కాపురం జిల్లా ఇస్తానని వాగ్దానం చేశారన్నారు. ప్రభుత్వం ఏర్పడిన 18 నెలల కాలంలోనే మార్కాపురం జిల్లా ప్రకటన చేశారని గుర్తు చేశారు.



ఈ వైసీపీ నాయకులకు ప్రత్యేక మార్కాపురం జిల్లాతో ఏమి తోచడం లేదని, మార్కాపురం జిల్లా ద్వారా ఏం సాధిస్తారని అవాకులు, చవాకులు పేలుతున్నారన్నారు. మార్కాపురం జిల్లాతో ఈ ప్రాంతంలో నిరుద్యోగులకు ఉద్యోగాలు వస్తాయని, వెనుకబడిన జిల్లా ద్వారా కేంద్ర ప్రభుత్వం నుంచి నిధులు వచ్చి అభివృద్ధి సాధిస్తామన్నారు. మార్కాపురం పట్టణం దినదినాభివృద్ధి చెంది ఇటు సీత నాగులవరం గ్రామం దాకా, అటు దేవరాజు గట్టు వరకు, ఒంగోలు రోడ్లు గనుల వరకు, ఇటు హనుమాన్ కుంట వరకు మార్కాపురం విస్తరిస్తుందన్నారు. తద్వారా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతామన్నారు. చివరకు రైతుల భూములు కూడా రెండు మూడు రెట్లు పెరుగుతాయని భవిష్యత్తులో అనేక పరిశ్రమలు, మెరుగైన వైద్య సదుపాయాలు లభిస్తాయన్నారు. ఈ ప్రాంతానికి ఏది తెచ్చిన తానే సాధించానని, వెలుగొండ ప్రాజెక్టు రెండు టన్నెల్ అయినా, మార్కాపురం జిల్లా అయిన, మార్కాపురం జిల్లా ఆసుపత్రి అయిన, త్వరలోనే మార్కాపురంకు ఒక మిర్చి యార్డు సాధిస్తానని అన్నారు. ఏ వైసీపీ నాయకుడైన ఇంతవరకు మార్కాపురం కు ఏం చేశారో చెప్పాలని సవాల్ విసిరారు. మొన్న వచ్చిన మొంథా తుఫాన్ అప్పుడు ఈ వైసీపీ నాయకులు ఎక్కడికి పోయారని ప్రశ్నించారు. మేము, ప్రజా ప్రతినిధులు, అధికారులు కష్టపడి పనిచేసి నియోజకవర్గంలో ఎక్కడ ప్రాణ, ఆస్తి నష్టం లేకుండా చూసామని గుర్తు చేశారు. ఈ వైసీపీ నాయకులు మాత్రం మెడికల్ కాలేజీలో ప్రైవేటీకరణ పేరుతో కోటి సంతకాలు అంటూ రోడ్లపై పడి ప్రతి ఊర్లో లక్షల రూపాయలు ఖర్చుపెట్టి డప్పు కొట్టించుకుంటున్నారన్నారు. దీనివల్ల ప్రజలకు ఏ ఉపయోగమో తమకు తెలవటం లేదని ప్రజలు అనుకుంటున్నారన్నారు. అనంతరం మహిళలు ప్రత్యేక మార్కాపురం జిల్లా ఇచ్చినందుకు కృతజ్ఞతగా చంద్రబాబు నాయుడు చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు, 29వ వార్డు తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలు, ఎన్డీఏ కుటమి నాయకులు, మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# పేదల ప్రాణాలను నిలబెడుతున్న సీఎం రిలీఫ్ ఫండ్

# ప్రభుత్వ చీఫ్ విప్ జీవి ఆంజనేయులు



### సీఎం సహాయ నిధి ద్వారా రూ.8.89కోట్లతో

### 1260 మంది పేద కుటుంబాలను ఆదుకున్న ప్రభుత్వం

(షణ్ముఖ వెలుగు, వినుకొండ, డిసెంబర్ 13)

ప్రణాపాయస్థితిలో ఉన్న నిరుపేదలను ముఖ్యమంత్రి సహాయనిధి ద్వారా చికిత్సకు తగిన ఆర్థిక సహాయం అందజేస్తూ ఆదుకుంటుందని ప్రభుత్వ చీఫ్ విప్, సీనియర్ ఎమ్మెల్యే జీవి ఆంజనేయులు పేర్కొన్నారు. స్థానిక చీఫ్ విప్ కార్యాలయంలో శనివారం జీవి ఆంజనేయులు సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో 32 మందికి సీఎం సహాయనిధి ద్వారా మంజూరైన 32.98 లక్షలు ఆర్థిక సహాయ నిధి చెక్కులు, 6 ఎల్ వో సి లను అందజేశారు. ఈ సందరరేగా ఆయన మాట్లాడుతూ పేదలకు ముఖ్యమంత్రి సహాయ ఇది ఒక వరమని, వైద్య పరంగా ఆపదలో ఉన్న వారికి సకాలంలో చికిత్స కోసం అందిస్తున్న సీఎం సహాయ నిధులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 18 నెలల కూటమి పాలనలో వినుకొండ నియోజకవర్గంలోని 1260 మంది పేద కుటుంబాలకు సీఎం చంద్రబాబు నాయుడు 8.89 కోట్లు సీఎం సహాయ నిధులు అందించి ఆదుకోటం పట్ల ఆయన ధన్యవాదాలు తెలిపారు. గతంలో ముఖ్యమంత్రి సహాయని చెప్పారు పంపిణీ విషయంలో జగన్ ప్రభుత్వం అలసత్వం ఉండేదని ఐదేళ్లలో నాడు కేవలం 500 కూడా సహాయనిది చెక్కులు ఇవ్వలేదని, 18 నెలల్లోనే 1260 మంది పేదలకు సీఎం సహాయ నిధులు చెక్కులు అందజేయటం సంతోషకరమన్నారు. ఆర్థిక స్తోమత లేక చికిత్స చేయించుకునే పేదవాళ్లు ఇబ్బంది పడకూడదని సీఎం చంద్రబాబు నాయుడు ఆలస్యం చేయకుండా సీఎం సహాయ నిధులు విడుదల చేస్తూ ఆదుకుంటున్నారని అన్నారు. ఎవరైనా బాధితులు వైద్య ఖర్చులు నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్కు దరఖాస్తు చేసుకోవచ్చని ఈ సందరరేగా ఆయన వివరించారు. కార్యక్రమంలో నాయకులు పాల్గొన్నారు.



## ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్లో ఘనంగా సెమీ క్రిస్మస్



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)

ఒంగోలు అంజయ్య రోడ్డు ఎస్సీ కాలేజ్ బాయ్స్ హాస్టల్లో శనివారం ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీఎన్ఎంఎస్యు ప్రెసిడెంట్ మార్కపుడి రామారావు, జాన్ కాల్విన్, డాక్టర్ కే రవికుమార్, జి మణికుమార్ అందరూ కలిసి కేక్ కట్ చేసి విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. పాస్టర్ జాన్ కల్విన్ మాట్లాడుతూ ఏసు ఈ లోకానికి వెలిగే ఉన్నాడు. దేవుని కృప ప్రతి ఒక్కరికి ఉండాలి, ఆయురారోగ్యాలతో మీరు ఉండాలని విద్యార్థులకు క్రిస్మస్ మీద ఒక అవగాహన తెప్పించారు. ఈ కార్యక్రమంలో ఇతర ఆత్మీయులు కలిసి ముగించారు.

# సీఎం చంద్రన్నతోనే అభివృద్ధి సాధ్యం

(షణ్ముఖ వెలుగు, కొనకనమిట్ల, డిసెంబర్ 13)

రాష్ట్ర అభివృద్ధి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడుతోనే సాధ్యమని టిడిపి నాయకులు అన్నారు. శనివారం మండలంలోని వెలిగండ్ల గ్రామంలో మార్కాపురం జిల్లాగా ప్రకటించిన సీఎం చంద్రబాబునాయుడు, అందుకు కృషి చేసిన మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిల చిత్రపటాలకు పాలాభిషేకం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ పశ్చిమ ప్రాంత అభివృద్ధికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీల మేరకు మార్కాపురం జిల్లాగా ప్రకటించడం, 2026 కల్లా వెలుగొండ ప్రాజెక్టును పూర్తి చేయడం జరుగుతుందన్నారు. అందుకు పశ్చిమ ప్రాంత ప్రజలు సీఎం చంద్రబాబు, ఎమ్మెల్యే కందులకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షుడు మూరబోయిన బాబురావు యాదవ్, కుందూరు కాశిరెడ్డి, పెరికే సుఖ్‌దేవ్ (బూన్), తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, కనకం నరసింహారావు, అంకాల రోశయ్య, గురవయ్య, బసవారెడ్డి, చెన్నారెడ్డి, గురుమల్లి, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.





## కలెక్టర్‌ను కలిసిన ఎంపి మాగుంట



(షణ్ముఖ వెలుగు, ఒంగోలు, డిసెంబర్ 13)

ఒంగోలులోని కలెక్టర్ క్యాంప్ కార్యాలయంలో శనివారం జిల్లా కలెక్టర్ పి రాజాబాబుని ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసులురెడ్డి మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని అభివృద్ధి పనులు, సమస్యల గురించి, పలు అంశాల పై వారితో చర్చించారు.

On behalf of PRINTER, PUBLISHER OWNED BY OBULASETTY RADHAKRISHNA DASS AND PRINTED AT HARI PRINTERS AND PUBLICATIONS, FLOT 51, NEAR B.V.SUBBAIAH SCHOOL ROAD, PERNAMITTA, SANTANUTALAPADU (MANDAL), PRAKASAM/ONGOLE (Dt), ANDHRA PRADESH, PIN : 523225. Mobile : 9494177939, RNI : APTEL/2023/89152, e-mail : rkreport9@gmail.com. E-Paper : shanmukhavelugu.com